ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వనపర్తి
ఆదివారం 20, ఆగస్టు 2017, పేజీలు 20





- విద్యార్థి ఆత్మహత్యాయత్నంతో ఆందోళన
- పని ఒత్తిడితో సతమతమవుతున్న ఉపాధ్యాయులు
- రెండు వినూత్న కార్యక్రమాల అమలు కష్టతరం
- డీఈఓ, కలెక్టర్‌కు సమస్యను విన్నవించేందుకు సన్నద్ధం
- ఉపాధ్యాయ వర్గాల్లో రెండు రోజులుగా చర్చ

ఉలికిపాటు



జిల్లాలోని చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి ఉన్నవారిపై పనిభారంతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రవేశపెట్టిన ఎల్‌ఈపీ పద్ధతిలో ఇప్పటికే విద్యార్థులకు బోధన చేస్తున్నారు. జిల్లా అధికారులు ప్రవేశపెట్టిన ఎంఎన్‌ఎస్, ఎల్‌ఈపీ ఫార్మట్ ఒకే మాదిరిగా ఉండటంతో విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం ఉండదని తెల్పిచెబుతున్నారు. ఈ విషయాన్ని డీఈఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు. దీనికి తోడు ఇటీవలే ఉపాధ్యాయుడు మందలించాడని విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేయడంతో ఉపాధ్యాయులు కలవరపాటుకు గురయ్యారు. విద్యార్థిని సున్నితంగా మందలించకుండా విద్యాబోధన చేసేది ఎలా అని అంటున్నారు.

- ఆంధ్రజ్యోతి, వనపర్తి

• వివరాలు 2లో..

ఏకగ్రీవమయ్యేనా?

- గొర్రెల పెంపకందారుల సహకార పాలకవర్గంపై అధికార పార్టీ ధీమా
- రహస్య ఓటింగ్ జరపాలంటున్న ప్రతిపక్షం

3



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డి

‘పాలమూరు-రంగారెడ్డి’లో

7

రూ.2,500 కోట్ల స్కామ్

- ఇది మోటార్లు, పంపుల వరకే..
- బీజేపీ నేత నాగం జనార్దన్ రెడ్డి సంచలన ప్రకటన
- ఈ ఒక్క అవినీతిని ఆపినా పాలమూరు పేదలకు 50 వేల ఇళ్లు దక్కేవి
- ఆధారాలతో సహా మీడియాకు వెల్లడి
- పక్షం రోజులు వేచి చూసి, ప్రజా ఉద్యమం చేపడతాం



తిరుమలయ్యగుట్టపై భక్తుల రద్దీ

తిరుమలేషున్ని దర్శించుకుంటున్న వృద్ధురాలు

తిరుమలయ్యా.. వెళ్లొస్తాం..

20

- భక్తులతో కిటకిటలాడిన గుట్ట ప్రాంతం
- తిరుమలేషున్ని దర్శించుకున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి

అప్రమత్తత.. అవసరం!

- అయిదు రోజుల్లో చవితి ఉత్సవాలు ప్రారంభం
- ఇప్పటికే అన్ని మండలాల్లో శాంతి సమావేశాల నిర్వహణ
- డీజేలకు అనుమతి నిరాకరణ
- హద్దు మీరితే చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

3

ఫొటో జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ శ్వేతామహంతి



మాటలకందని భావం ఫొటో..

20

- ఫొటో జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేసిన కలెక్టర్ శ్వేతామహంతి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సబ్సిడీ గొర్రెలను అమ్మితే కఠిన చర్యలు

● విజయ్‌కుమార్, పశువైద్యాధికారి

మదనాపురం: ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే గొర్రెలను ఎవరైనా అమ్మినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని పశువైద్యాధికారి విజయ్ కుమార్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.



మండలంలో ఎన్ని గ్రామాలకు సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు?

ఇప్పటివరకు మూడు గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశాం. అజ్జకొల్లు, నెల్విడి, కొన్నూర్‌తో పాటు మిగతా గ్రామాలకు తొందర్లోనే అందజేస్తాం.

ఇప్పటి వరకు ఎన్ని గొర్రెలను ఇచ్చారు?

219 యూనిట్లకు గాను 4599 గొర్రెలను పంపిణీ చేశాం.

గొర్రెల పంపిణీ ఆలస్యమయ్యేందుకు కారణం?

రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో గొర్రెలు కొరత ఏర్పడింది. మన వాతావరణానికి అనుకూలమైనవి దొరికేందుకు సమయం పడుతుంది. అందువల్లే ఈ ఆలస్యం.

గొర్రెల్లో ప్రస్తుతం వచ్చే వ్యాధులు..నివారణ చర్యలేవీ?

ప్రస్తుతం వానాకాలంలో గొర్రెలకు మంతిపుండ్లు, కాలిపుండ్లు అవుతుంటాయి. వాటిని ప్రతిరోజు పర్మాంగనేటుతో శుభ్రంచేసి యాంటి బయోటిక్ ఇంజక్షన్స్ క్రమం తప్పకుండా వేయాలి. ఇలా చేస్తే కొద్దిరోజులకే పుండు తగ్గిపోతుంది.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో

నేడు కవి సమ్మేళనం

వనపర్తి వ్యవసాయం: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ బంక్విట్ హాల్‌లో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర్ల సత్యంసాగర్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, జీవన విధానంపై కవిత్వం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

మమ్మల్ని గుర్తించండి

● భీంరెడ్డి, డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు



లీడర్ వాయిస్

కోయిలకొండ రూరల్: చౌక ధర డీలర్లను ప్రభుత్వం గుర్తించి రూ.30వేలు గౌరవ వేతనం ఇవ్వాలని డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో 815 మంది చౌకధర దుకాణాలను నడిపిస్తూ.. చాలీచాలని కమిషన్లతో జీవనోపాధి పొందుతున్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ-ప్లస్ బయోమెట్రిక్ ద్వారా గ్రామీణ ప్రాంతాలల్లో టవర్ సిగ్నల్స్ రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు ఉన్న వారికి తొమ్మిది నిత్యావసర వస్తువులను అందించేది. ఇప్పుడు బియ్యం, కిరోసిన్ మాత్రమే సరఫరా చేయడం జరుగుతుంది. ప్రభుత్వం గుర్తించి లబ్దిదారులకు అవసరమైన వస్తువులను సరఫరా చేస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో వారు ఈ-ప్లస్ విధానం వలన నెలకు ఒకసారి అయినా వలసలు వెళ్లిన వారు వచ్చి చౌకధర దుకాణంలో సరుకులు తీసుకువెళ్ళడం జరుగుతుంది. ఈ విధానం బాగానే ఉంది కానీ బయో మెట్రిక్ సరిగ్గా పనిచేయక పోవడంతో ఒక్క కార్డుదారుడికి సరుకులు ఇవ్వడానికి 20నిమిషాల సమయం పడుతుంది. సమస్యలను ప్రభుత్వం గుర్తించి హెల్త్‌కార్డులు, ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. అకాలంగా మృతిచెందిన వారికి ఆర్థిక సహాయం చేసేందుకు కృషి చేయాలన్నారు.

ఉలికిపాటు

- విద్యార్థి ఆత్మహత్యాయత్నంతో ఆందోళన
- పని ఒత్తిడితో సతమతమవుతున్న ఉపాధ్యాయులు
- రెండు వినూత్న కార్యక్రమాల అమలు కష్టతరం
- డీఈఓ, కలెక్టర్‌కు సమస్యను విన్నవించేందుకు సన్నద్ధం
- ఉపాధ్యాయ వర్గాల్లో రెండు రోజులుగా చర్చ

(ఆంధ్రజ్యోతి, వనపర్తి): ఉపాధ్యాయ వర్గాల్లో ఒక్కసారిగా ఉలికిపాటు మొదలైంది. శ్రీరంగాపూర్ మండలం శేరిపల్లిలో మూడో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేయడంతో విద్యార్థులను చదివించడం కష్టతరంగా మారిందనే అభిప్రాయం ఆ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఓ వైపు జిల్లాలో చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో ఉన్నవారిపై పనిభారం పడుతుండగా విద్యారంగంలో మార్పు కోసం అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు జిల్లా ఉన్నతాధికారులు వినూత్న కార్యక్రమాలకు తెరతీయడంతో వాటి అమలు కష్టతరంగా మారింది. ఒకటి తర్వాత ఒకటి చేస్తామని ఉపాధ్యాయులు భావిస్తున్నా... ఉన్నతాధికారులు ప్రత్యేకంగా భావిస్తుండటంతో తలకుమించిన భారం కాబోతుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పైగా విద్యార్థులకు కూడా రెండు కార్యక్రమాలు ఒకేసారి అమలు చేస్తే ప్రయోజనం తక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీనిపై మొదట జిల్లా విద్యాధికారికి, ఆ తర్వాత కలెక్టర్‌కు విన్నవించేందుకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో సన్నద్ధమవుతున్నారు.

కార్యక్రమాల అమలు సందిగ్ధం..

తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేక వినూత్న పథకాలను అమలుచేస్తూ వస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో అవి సరిగా అమలుకాకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. జిల్లాస్థాయి అధికారులు లక్ష్యాలు, ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోవడం కష్టతరంగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఈపీ (లర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రాం)ను త్రీ ఆర్ పద్ధతిలో చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బేసిక్ అవగాహన ఉండేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిప్రకారం ప్రతీ విద్యార్థికి 60 రోజులపాటు రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్ (కూడికలు, గుణకారాలు, భాగాహారాలు, తీసివేతలు) కచ్చితంగా నేర్పించాల్సి ఉంటుంది. మధ్యలో రాష్ట్రవ్యాప్తంగా నియమించిన బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుంటాయి. అయితే ఈ కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన మాడ్యూల్స్‌ను ఇంతవరకు ప్రభుత్వం పంపించలేదు. ఆగస్టు 1 నుంచి ప్రారంభం కావాల్సిన కార్యక్రమం మూడు నాలుగు రోజులు ఆలస్యం కాగా, మాడ్యూల్స్ పంపించకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మరో కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఎంఎన్ఎస్(మినిమమ్ నీడ్ స్కిల్స్) పేరుతో వందేమాతరం ఫౌండేషన్ రూపొందించిన ఈ కార్యక్రమానికి రూ. 8లక్షలతో కార్డులు ముద్రించారు. అందులో ఉన్న ఫార్మాట్ ప్రకారం ఉపాధ్యాయులు బోధన చేయాల్సి ఉంటుంది. మార్కులు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే ఎల్ఈపీ కార్యక్రమం ద్వారా ఉదయం రెగ్యులర్ తరగతులు బోధిస్తూ మధ్యాహ్నం వాటిని ప్రాక్టీస్ చేయిస్తున్నారు. దాదాపు రెండూ ఒకే రీతిన ఉండటంతో ఉపాధ్యాయుల్లో నిరసన వెల్లువెత్తుతోంది. రెండు ఒకేసారి చేయించడం సాధ్యం కాదని, ఒకవేళ అవసరమైతే ఎల్ఈపీ కార్యక్రమం పూర్తయిన తర్వాత దసరా నుంచి ఎంఎన్ఎస్ కార్యక్రమం నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అయితే జిల్లా కలెక్టర్ మాత్రం ఎంఎన్ఎస్ కార్యక్రమాన్ని తక్షణమే అమలు చేయాలని, ట్రైనింగ్ కూడా తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

మందిలిస్తే నేరమా...: ఉపాధ్యాయులు

ప్రస్తుతం ఉపాధ్యాయ వర్గాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులను మందలించకూడదా? అనే చర్చ తీవ్రంగా సాగుతోంది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల్లో పేదవారే ఎక్కువ. వారికి ఇంటి వద్ద అన్ని సౌకర్యాలు లేక సాధారణంగానే చదువులో వెనుకబాటులో ఉంటారు. వారు చదువులో రాణించడానికి ఉపాధ్యాయులు పలుమార్గాల్లో బోధన చేస్తుంటారు. ఈ క్రమంలో ఎన్నిసార్లు చెప్పినా వినని విద్యార్థులను మందలిస్తుంటారు. అయితే ప్రస్తుత రోజుల్లో ఈ మందలింపు కూడా నేరమైందనేది ఉపాధ్యాయుల్లో సాగుతున్న అంతర్గత చర్చ. సత్ఫలితాలు రావాలి కానీ మందలింపు ఉండకూడదంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులను సక్రమ మార్గంలో నడిపించడానికి మందలించాల్సి ఉంటుందని, ఇంట్లో తల్లిదండ్రులు కూడా మందలిస్తారని చెప్పుకుంటున్నారు. తాజాగా శ్రీరంగాపూర్ మండలంలోని శేర్‌పల్లిలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఇందులో విద్యార్థి ఆత్మహత్యవైపు వెళ్లడానికి అనేక కారణాలున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. ఇళ్లు, పరిసరాలు, బంధువులు, పాఠశాలల్లో చుట్టూ ఉన్న వాతావరణ పరిస్థితులు కూడా పిల్లలపై ప్రభావితం చేస్తాయని నిపుణులు అంటున్నారు. అటు ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం.. చదువురాని విద్యార్థులను గాడిలో పెట్టేందుకు మందలించడం తప్పయితే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు పడే అవకాశాలున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

భక్తిశ్రద్ధలతో అష్టలక్ష్మి పూజలు

- పూజలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

వనపర్తి: పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు శుక్రవారం రాత్రి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలు భారీ ఎత్తున పాల్గొని అష్టలక్ష్మి పూజలు చేశారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం.. సామూహిక కుంకుమార్చనలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోనూరు యాదగిరి, వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు పిన్నం వసంతతో పాటు ఎన్నం కవిత, అనంత ఉమావతి, మంజుల, లావణ్య, భాగ్య, శోభా, భారతి, పద్మ, విజయలక్ష్మి సంఘం నాయకులు కలకొండ శ్రీనివాసులు, కటకం చందు, కటకం శ్రీధర్, సురేష్, శ్రీను, సాయిబాబా పాల్గొన్నారు.

నవగ్రహాలను పూజిస్తే దోషాలు మాయం

మదనాపురం: నవగ్రహాలు అనగా తొమ్మిది గ్రహాలు. వాటిలో సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శనేశ్వరుడు, రాహువు, కేతువు. మనం ఆలయాలకు వెళ్లినపుడు ఈశాన్య భాగంలో నవగ్రహాలు ఉంటాయి. నవగ్రహాలకు ప్రదక్షిణ చేసిన తరువాత కాళ్లు కడుక్కోవాలని లేకపోతే గ్రహదోషాలు వస్తాయని పండితులు చెబుతున్నారు. ఒకవేళ అలా చేసిన యెడల వాటి ఫలితం రాకపోవడమే కాక నవగ్రహ దేవతలను అవమాన పరచిన వారమవుతాం.



నవగ్రహాలు

ఏ గ్రహాలతో ఏం సిద్ధిస్తుంది..

- సూర్యుడు: దేహకాంతి, అందాన్ని పొందుతాం.
- చంద్రుడు: మనస్సును నియంత్రించే గ్రహం. మనస్సు స్థిరంగా ఉంటే పనులను సక్రమంగా చేయగలుగుతాం.
- కుజుడు: భూమి పుత్రుడని అర్థం. ఈ గ్రహానికి మంగళ గ్రహమని, అంగారకుడు అని పేర్లను వాడుతాం. ఈ గ్రహం మంచి స్థానంలో ఉంటే ఆస్థిని, ఆరోగ్యాన్ని కలిగి ఉంటాం. లేని యెడల ఆస్తి, ఇల్లు లేకపోవడం, అనారోగ్యం, అప్పుల బాధలు, ఆలస్య వివాహాలు జరుగుతాయి.
- బుధుడు: బుద్ధుడికి సంబంధించింది. మానవులకు మంచి,చెడు, బుద్ధులను ఇచ్చే వాడు.
- గురుడు: విద్యను అభివృద్ధి చేస్తుంది. ఉద్యోగం, వివాహం, గృహం వంటి శుభాలను ఇచ్చే గ్రహం.
- శుక్రుడు: ధన, దాన్యాలను, వస్తు వాహనాలను, భార్యభర్తల వివాదాలను తొలగించే గ్రహం.
- శని: ఈ గ్రహం మంచిది కాదని చాలామంది తిడుతుంటారు. కానీ అది తప్పు. ఈ గ్రహం మనకు మంచిచేసే విషయంలో అత్యంత మంచి గ్రహం. మన పనులు సకాలంలో కాకపోయిన ఈ గ్రహమును కొలిస్తే అన్ని దోషాలు పోయి అనుకున్న ఫలితాలు వస్తాయి.
- రాహు: ఈ గ్రహం కళ్లకు సంబంధించింది. నరదృష్టి దోషాన్ని తొలగించేది. సంతానమునకు సంబంధించిన గ్రహం.
- కేతు: ఈ గ్రహం జ్ఞానమును, భక్తిని, జ్ఞాపకశక్తిని ఇచ్చే గ్రహం. ఇలా 9 గ్రహాలు మానవులపై వారి పుణ్య పాపములకు అనుగుణంగా మంచి,చెడు ఫలితాలను ఇస్తుంటాయని పండితులు చెబుతున్నారు

సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

● కలెక్టర్ శ్వేతామహంతి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి కలెక్టరేట్: ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడానికి తమలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వనపర్తి కలెక్టర్ శ్వేతా మహంతి సూచించారు. కేంద్ర ప్రభుత్వం, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా రూపొందించిన ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని వల్లభ్‌నగర్‌లో ఉన్న ఎంప్లాయీమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ సెంటర్‌లో శనివారం కలెక్టర్ శ్వేతామహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి పరిస్తే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించ వచ్చున్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ శిక్షణ పాలసీ 2012 ను రూపొందించిందని అన్నారు. ఇందులో భాగంగా పైలట్ పద్ధతిలో ఎంపిక చేసిన ఆరు రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందన్నారు. ప్రతి రోజు 80 మంది ఉద్యోగులకు ఈ - లర్నింగ్ మోడిఫైడ్ మాడ్యుల్స్‌పై శిక్షణ ఇస్తామని తెలిపారు. 22వ తేదీ వరకు మూడు రోజులపాటు శిక్షణ ఉంటుందని మొదటి రోజు జిల్లా అధికారులకు, తర్వాత ద్వితీయ స్థాయి ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో చంద్రయ్య, సీపీవో రవిందర్ రెడ్డి, డీఈవో సుశీందర్ రావు, ఈ జిల్లా మేనేజరు చంద్రశేఖర్ పలుశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏకగ్రీవమయ్యేనా..?

వనపర్తి వ్యవసాయం: జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార పాలకవర్గం ఏకగ్రీవమయ్యేలా కనిపించడం లేదు. పాలకవర్గం ఏకగ్రీవం కోసం అధికార పార్టీ నాయకులు శుక్రవారం సర్వసభ్య సమావేశం ముగిసే వరకూ తీవ్రంగా కృషి చేశారు. వారిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు అంతే కృషి చేశాయి. ఓ దశలో సర్వసభ్య సమావేశం జరిగే వరకు ఇరువర్గాల నాయకులు సంప్రదింపులు జరిపారు. జిల్లాలో మొత్తం 199 మంది గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు అధ్యక్షులు ఉన్నారు. వారి నుంచి మొత్తం 11 డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి ఉండగా ప్రతిపక్ష పార్టీ వారు 5 ఇవ్వాలని పట్టుబట్టగా అధికార పార్టీ వారు 4 మాత్రమే ఇస్తామని ఖరాకండిగా చెప్పారు. దీంతో ఇరు వర్గాల మధ్య దాదాపు 20 రోజులుగా సంప్రదింపులు నడుస్తున్నా కొలిక్కి మాత్రం రానట్లు తెలుస్తుంది. తమ పంతం నెగ్గించుకొని పాలకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు క్యాంపులు కూడా నిర్వహించారు. ఈ క్రమంలో పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఆవరణలో జిల్లా సహకార సంఘం అధ్యక్షులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఇరువర్గాల మధ్య వాగ్వాదం...

శుక్రవారం నిర్వహించిన సమావేశం అనంతరం ఓ వర్గం వారు తమకు మెజారిటీ ఉందని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ విజయరాజ్‌కు వివరించారు. మరో వర్గం వారు అధికారులపై ఒత్తిడి తీసుకురావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం నడిచింది. 11 మంది డైరెక్టర్లను సూచిస్తూ, వారికి తమ మద్దతు ఇస్తున్నట్లు పత్రంలో 136 మంది సంఘం అధ్యక్షుల సంతకాలతో కూడిన పత్రాన్ని అంద జేశారు.


సంతకాలతో కూడిన పత్రాన్ని డాక్టర్ విజయరాజ్‌కు అందజేస్తున్న అధికార పార్టీ నాయకులు

మరో వర్గం వారు సైతం 150 మంది సంఘం అధ్యక్షుల మద్దతు తమకే ఉందని చెబుతున్నారు. ఇదిలా ఉండగా కలెక్టర్ అనుమతితో బైలా ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతున్నారు.

ఏకగ్రీవమయ్యేనా...?

గొర్రెల పెంపకందారుల సహకార పాలకవర్గ పీఠాన్ని దక్కించుకునేందుకు అధికార పార్టీ పావులు కదుపుతుంది. 136 మంది సహకార సంఘం అధ్యక్షుల మద్దతు ఉందని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కాపరులకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, ఈ విషయాన్ని సంఘం అధ్యక్షులకు వివరించి అధికార పార్టీ ఏకగ్రీవంగా పీఠాన్ని దక్కించుకునేందుకు అన్ని రకాలుగా శ్రమిస్తున్నారు. మరో వైపు ప్రతిపక్ష పార్టీలు సైతం పాలకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. సంఘం అధ్యక్షులను కలిసి మాట్లాడుతున్నారు. అధికార పార్టీ ఏకగ్రీవం చేయాలంటుండగా ప్రతిపక్షం మాత్రం రహస్య ఓటింగ్ జరపాలని పట్టుబడుతున్నారు.

రహస్య ఓటింగ్‌పై అధికారపార్టీలో గుబులు..

అయితే రహస్య ఓటింగ్‌పై అధికార పార్టీ గుబులు చెందుతున్నట్లు తెలుస్తుంది. మొదటి నుంచి ఏకగ్రీవంగా చేయాలని కోరుతుంది. సమావేశంలో చేతులు ఎత్తే పక్రియ వల్ల వైరం పెరుగుతుందని, దీని వల్ల మనుషుల మధ్య గొడవలు ఏర్పడి ఘర్షణకు దారితీస్తాయని చాలా మంది సంఘం అధ్యక్షులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బైలాలో ఓటింగ్ నిర్వహించాలని ఉండటం అధికారులు కూడా రహస్య ఓటింగ్‌కే మొగ్గుచూపుతున్నారు. రహస్య ఓటింగ్ జరిగితే నష్టపోయే ప్రమాదం ఉందని అధికార పార్టీ వర్గంలో చర్చ మొదలైంది. దీన్ని దృష్టికి ఉంచుకొని ప్రతిపక్ష నాయకులతో డైరెక్టర్ల సర్దుబాటుపై చర్చించినట్లు తెలుస్తుంది.

అప్రమత్తత... అవసరం

- మరో అయిదు రోజుల్లో చవితి ఉత్సవాలు ప్రారంభం
- ఇప్పటికే అన్ని మండలాల్లో శాంతి సమావేశాల నిర్వహణ
- డిజేలకు అనుమతి నిరాకరణ
- హద్దు మీరితే చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక


ఉత్సవాలకు సిద్ధంగా ఉన్న గణనాథులు


సమావేశానికి హాజరైన ఉత్సవ కమిటీ సభ్యులు

వనపర్తి క్రైం: మరో 5 రోజుల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి. ఏటా భాద్రపద శుక్ల చవితిని వినాయక చవితి పండుగగా జరుపుకుంటాం. ఆ రోజు నుంచి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. వీటి నిర్వహణ కోసం ప్రతి ఊళ్లో, వాడవాడల్లో వినాయక మండపాలు వెలుస్తాయి. వివిధ రకాల్లో అపురూపమైన వినాయక విగ్రహాలను ఉంచి పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అనేక చోట్ల నిర్వహకులు కమిటీగా ఏర్పడి దాతల సహకారంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలను మూడు రోజుల నుంచి పదకొండు రోజుల వరకూ నిర్వహిస్తుంటారు. అనంతరం గణేష్‌ని ఊరేగింపు చేసి దగ్గరలోని చెరువులు, కుంటలలో పలుచోట్ల నిమజ్జనం చేస్తారు. ఈ ఉత్సవాల నిర్వహణకు, నిమజ్జనోత్సవానికి గతేడాదిలా కాకుండా జిల్లా కేంద్రం కావడంతో కొన్ని ముందస్తు అనుమతులు, జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఉత్సవ కమిటీ నిర్వహకులు, రాజకీయ పార్టీ నాయకులు, ముస్లీంలతో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని గణేష్ ఉత్సవాల సందర్భంగా ముందస్తు జాగ్రత్తలపై వారికి సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటికే దాదాపు అన్ని మండలాల్లో ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు ఉత్సవ కమిటీ నిర్వహకులతో శాంతి కమిటీ సమావేశాలు కూడా పూర్తి చేశారు.

నిర్వాహకులకు పోలీసులు సూచించిన ముందస్తు జాగ్రత్తలు

- నిర్వహకులు మండపం ఏర్పాటు చేసే ముందు పోలీసులతో అనుమతి తీసుకోవాలి. వినాయక మండపం చిరునామా కమిటీ మెంబర్స్ ఫోన్ నెంబర్లు పోలీసులకు ఇవ్వాలి.
- ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారో దాన్ని బట్టి రోజుకు రూ. 100 చొప్పున రుసుం చెల్లించాల్సి ఉంటుంది.
- నిమజ్జనానికి వెళ్లే ముందే నిమజ్జనానికి తీసుకెళ్ళే రోడ్డు మార్గంను ముందస్తుగా పోలీసులకు తెలపాలి.
- వినాయక మండపాల దగ్గర ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు.
- కాలనీలలో రోడ్లపై వినాయక మండపాలు ఏర్పాటు చేయరాదు.
- బలవంతపు చందాలు వసూలు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తాం.
- డీజేలకు అనుమతి లేదు. రెండు బాక్స్‌లతో కూడిక స్పీకర్‌లను మాత్రమే వాడాలి.
- పోలీస్ స్టేషన్, ఆసుపత్రిల వద్ద 70 డె సిబెల్స్ సౌండ్‌ను మాత్రమే వినియోగించుకోవాలి.
- మండపాల విద్యుత్ దీపాల కొరకు విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేకుండా దొంగ కనెక్షన్లు తగిలిస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం.
- నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలు ఫిట్‌నెస్ , డ్రైవర్‌కు లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలి.

శాంతి భద్రతలకు సహకరించాలి



వినాయక ఉత్సవాలను, నిమజ్జనోత్సవాలను భక్తి భావంతో జరుపుకోవాలి. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహకులు ప్రజలు పోలీసులకు సహకరించాలి. మండపాల దగ్గర అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి. రాత్రి 10 గంటలు దాటిన తరువా త సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి లేదు. పోలీసులు నిర్వహకులకు సూచించిన నిబంధనలు పాటించకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించాం.

- రోహిణి ప్రియదర్శిని, జిల్లా ఎస్పీ

పప్పులో నీళ్లు కలిపి వడ్డించారని
విద్యార్థుల నిరసన

● తహసీల్దార్‌కు ఫిర్యాదు



అన్నం ప్లేట్లతో తహసీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులు

మల్దకల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం మరోమారు రోడ్డెక్కారు. మధ్యాహ్న భోజనంలో సగం మందికి వడ్డించగా పప్పు సరిపోకపోవడంతో మిగిలిన పప్పులో నీళ్ళు కలిపి వడ్డించారని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. గత నెలలో అన్నం ముద్దగా మారిందని, పురుగులు వచ్చాయని కలెక్టర్‌కు విద్యార్థులు ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు విదితమే. కాగా శనివారం పప్పులో నీళ్ళు కలిపి వడ్డించారని అన్నం ప్లేట్లతో ర్యాలీగా వెళ్లిన విద్యార్థులు తహసీల్దార్ వీరభద్రప్పకు ఫిర్యాదు చేశారు. సోమవారం తప్పక పాఠశాలకు వచ్చి సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇవ్వడంతో విద్యార్థులు వెనుదిరిగి పాఠశాలకు వెళ్లారు.

గద్వాలకు అరుదైన గౌరవం

● ఏరువాడ జోడు పంచెలను నేసే విధానాన్ని పరిశీలించిన పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్‌రెడ్డి



పంచెలను అల్లె విధానాన్ని పరిశీలిస్తున్న హైద్రాబాద్ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి,గద్వాల: కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామికి గద్వాల నుంచి ప్రతి సంవత్సరం దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వెళుతున్నటువంటి ఏరువాడ జోడు పంచెలను పోస్టుమాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి శనివారం సందర్శించారు. ఎంతో పవిత్రంగా41 రోజుల పాటు దీక్షలో జోడు పంచెలను నేస్తున్న విధానాన్ని మహంకాళి కరుణాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. భార్య పిల్లలతో వచ్చి సందర్శించిన ఆయన ఇలాంటి మహత్కార్యం గద్వాలకు దక్కడం, తెలంగాణకు రావడం ఆనందంగా ఉందన్నారు.

శేరిపల్లి వాగులో పడిన కారు...
నంబర్ ప్లేట్ తొలగింపు



శేరిపల్లి వాగులో పడిపోయిన కారు

శ్రీరంగాపురం: వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపూర్ - శేరిపల్లి మధ్యలో వాగులో శనివారం తెల్లవారు జామున వాగు కాజువే నుంచి కారు కిందకు పడిపోయింది. కారులో మద్యం బాటిళ్లు ఉన్నాయి. కారుకు చెందిన వ్యక్తులు కారు నెంబర్ ప్లేట్ తొలగించారు. అక్కడి నుంచి పరారయ్యారు. ఈ విషయమై సమాచారం పోలీసులకు కోసం ఫోన్ చేయగా వారు ఫోన్‌లో అందుబాటులో లేరు. ఇంతకీ ఈ కారు ఎవరిది ఎలా ప్రమాదం జరిగింది అనే విషయం మిస్టరీగా మిగిలింది.

ఉద్యోగ ఖాళీలపై
శ్వేతపత్రం విడుదల చేయాలి

● బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌చారి

కందనూలు: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీ ఉద్యోగాల సంఖ్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంక్షేమసంఘం అసోసియేషన్ అధ్యక్షుడు అరవింద్‌చారి ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం నత్తనడకన వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు పర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదించినా టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్‌లు ప్రకటించడంలేదన్నారు. కమిషన్లు పలు మార్లు లేఖలు రాసినా శాఖలు జవాబు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో 22శాఖల్లో పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం లభించినా భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కె.నిరంజన్, కార్తీక్, లక్ష్మయ్య, సుధాకర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘టీమాస్ జిల్లా సదస్సు జయప్రదం చేయండి’



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కందనూలు: టీమాస్ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని టీమాస్ జిల్లా నాయకులు ఆర్.శ్రీనివాసులు, గోపాసు లక్ష్మణ్ శనివారం జిల్లా కేంద్రంలో టీమాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్‌లో ఆదివారం నిర్వహించే ఈ సదస్సు రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో 300 ప్రజా సంఘాల ఆధ్వర్యంలో టీమాస్ ఫోరం ఏర్పడిందని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజల సమస్యలపై టీమాస్ పోరాటాలు చేస్తుందన్నారు. 93శాతం ఉన్న జనాభాపై 7శాతం ఉన్నవారు ఆధిపత్యం చేస్తు అభివృద్ధి జరుగకుండా కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. అణగారిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న టిమాస్ జిల్లా సదస్సు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాగాయకుడు గద్దర్, విమలక్క, సీపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జాన్‌వెస్లీ, జేబీ రాజు, కంచె ఐలయ్య హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇట్టి సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం వారు కార్యకర్తలు, కోరారు.

వీనుల విందుగా సాగిన సంకీర్తన



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

గద్వాలటౌన్: పట్టణంలోని బాలభవన్ ఆడిటోరియంలో స్థానిక కళాకారుల ఆధ్వర్యంలో చేపట్టిన తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనల మహాయజ్ఞం రెండో రోజు శనివారం శ్రోతలను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. వర్షాభావ పరిస్థితి తలెత్తకుండా సమృద్ధిగా వర్షాలు కురిపించాలని వెంకటేశ్వరుని వేడుకుంటూ చేపట్టిన సంకీర్తనలను ఆలపించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సంకీర్తనలు ప్రారంభమైన శుక్రవారం రాత్రి పట్టణంలో ఓ మోస్తారు వర్షం రాగా శనివారం పగలు అడపదడప వర్షం కురుస్తుండడం భక్తులకు సంతోషాన్నిచ్చింది. కాగా రెండో రోజు సంకీర్తనలో భాగంగా వనపర్తికి చెందిన స్వర్ణముఖి ఆర్ట్స్ అకాడమి కూచిపూడి నాట్యాచారిని వంగీపురం నిరదవేలి శిష్యబృందం అన్నమాచార్య సంకీర్తనల పై నృత్యం చేశారు. అనంతరం తి రుమలతిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టు ఆస్థాన విద్వాంసుడు గురజాడ మధుసూదన్ రావు అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించగా ఆయనకు హైదరాబాద్‌కు చెందిన ఎస్.శ్రీనివాస్‌రాజు గాన సహకా రం అందించారు. వ్యాఖ్యాతగా శుభా విశ్వనాథ్ వ్యవహరించారు.

ఆట అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు

తెలకపల్లి: మండల కేంద్రంలోని తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు తెలుగు పండితులు ఆట అవార్డులకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి తెలిపారు. అక్టోబర్ 8న జరిగే ఆటా కార్యక్రమంలో వీరిని సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. బి.సురేందర్, కె.అరుణ ఎంపికయ్యారని తెలిపారు. ఈ ఆటా కార్యక్రమం ఖమ్మం జిల్లా భద్రాచలంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వీరు గత ఎస్సెస్సీ ఫలితాల్లో విద్యార్థులు తెలుగు సబ్జెక్టులలో 10/10 తెచ్చేందుకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

‘పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టాలి’



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ మస్తాన్‌మాదిగ

బిజినేపల్లి: ఎస్సీ వర్గీకరణకై పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మస్తాన్‌మాదిగ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో మస్తాన్ మాదిగ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రిపై ఒత్తిడి పెంచడానికి నిరసన కార్యక్రమాలు చేపడతామని కేసీఆర్ నాయకత్వంలో అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని చెప్పారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఈనెల 23న నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గూట విజయ్, వెంకటేష్, జగన్, గొర్ల వెంకటయ్య, రాములు, పరుషు రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర : లై

పెబ్బేరులో కూరగాయల ధరలు



కిలోకు.. రూ.లలో..

టమాట	50	పచ్చిమిర్చి	40
కాకరకాయ	20	ఉల్లిగడ్డ	15
ఆలుగడ్డ	20	బెండకాయ	20
క్యారెట్	30	క్యాబేజీ	20
బీట్‌రూట్	30	దొండకాయ	20
చెవులకాయ	20	బీరకాయ	20
వంకాయ	20	బీన్స్	30

పెబ్బేర్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101524
ఎంపీడీవో	- 8008901097
ఎంఈవో	- 9494307326
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్‌ఏఈ	- 9440395245
ఏపీఎం	- 8790990705
ఎస్సై	- 9440795729
విద్యుత్ ఏఈ	- 9440813500
పశువైద్యాధికారి	- 7702771478
ఈజీఎస్ పీవో	- 7095504747
ట్రాన్స్‌కో ఏఈ	- 9440813500
పెబ్బేరుసబ్‌స్టేషన్	- 7382605884

అలుగు ధ్వంసం చేసిన వారిపై కేసు

పెబ్బేరురూరల్: మండలంలోని సూగూరు గ్రామం నల్ల చెరువు అలుగును కొంతమంది రైతులు ధ్వంసం చేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓడి రమేష్ తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఫిర్యాదు చేయడంతో సూగూరు అలుగును పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. సూగూరు అలుగును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయాన్ని ఈ నెల 10న ఆంధ్రజ్యోతి దినపత్రికలో వార్త రావడంతో ఇరిగేషన్ అధికారులు అలుగును పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెరువు పైభాగంలో దాదాపు 10 ఎకరాల వరి భూమి ముంపుకు గురి కావడంతో ఆ భూములను చెందిన రైతులు ధ్వంసం చేసినట్లు తెలిసింది. అలుగును నుంచి పై నుంచి వచ్చిన నీరు కింద వృధాగా పారుతుందని వెంటనే ఆలుగును మూసివేసి రైతుల పంటలను కాపాడాలని గ్రామసర్పంచు రాజశేఖర్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో వీఆర్‌వో బి.వరమేష్, రైతు మక్బుల్, మధు, తదితరులు ఉన్నారు.

సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన అరుణ్

పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్ గ్రామంలోని పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీమాత విగ్రహాన్ని శనివారం మంత్రి జూపల్లి తనయుడు జూపల్లి అరుణ్‌కుమార్ ఆవిష్కరించారు. పాఠశాలకు చెందిన 2006 సంవత్సరానికి చెందిన పూర్వ పదవ తరగతి విద్యార్థులు రూ.80వేలతో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ఆవిష్కరించి, విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ మాతను పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచు గంధం లక్ష్మి, ఎంపీపీ వెంకటేష్ నాయుడు, జడ్పీటీసీ రవికుమార్, ఎంపీడీవో ఆంజనేయులు, ఏఎంవో మధుకర్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, టీఆర్‌ఎస్ నాయకులు తిరుపతయ్యసాగర్, పుల్లారావు, వెంకటేష్, విష్ణు, రాజుగౌడ్, చంద్రునాయక్, వీరసాగర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

వీపనగండ్ల: మండలంలోని వల్లభాపురం తండాలో మృతుని కుటుంబానికి టీఆర్‌ఎస్ నాయకులు జూపల్లి అరుణ్ పార్టీ నుంచి రూ.2లక్షల చెక్కును అందజేశారు. గత సంవత్సరం ప్రమాదవశాత్తు టీఆర్‌ఎస్ కార్యకర్త రాథ్లావత్‌రాముడునాయక్ మృతి చెందాడు. పార్టీ నుంచి రూ.2 లక్షలు ఇవ్వగా అరుణ్ చేతుల మీదుగ అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కృష్ణయ్య, పాన్‌గల్ సింగిల్ విండో చైర్మన్ బాల్‌రెడ్డి, పాన్‌గల్ ఎంపీపీ వెంకటేష్, జడ్పీటీసీ రవి, నాయకులు రాంరెడ్డి, నారాయణరెడ్డి, చక్రవెంకటేష్ ఉన్నారు.

అనాథ వృద్ధులకు బియ్యం, చీరల పంపిణీ

పెబ్బేరు: మండల కేంద్రం సమీపంలోని అమ్మనాన్ననీడ ఆశ్రమం వృద్ధులకు పెబ్బేరుకు చెందిన ప్రణీత్ జయంతి సందర్భంగా ఆయన కుటుంబసభ్యులు బియ్యం, చీరలు, బ్రెడ్లు శనివారం పంపిణీ చేశారు. ఈ మధ్యనే అకాల మరణం చెందిన అల్వాల ప్రణీత్ జ్ఞాపకార్థం పేదలకు పంపిణీ చేశారు. ఆయన స్నేహితులు, బంధువులు, ఆశ్రమంలో కేకు కట్ చేసి 23వ జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచు అక్కిసుశీల, నారాయణమ్మ, నారాయణగౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన నేత్ర వైద్యశిబిరం

శ్రీరంగాపురం: మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఎల్‌వీ ప్రసాద్ నిర్వహణలో శనివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో 60మంది కంటి చికిత్సలు జరిపారు. 30 మందికి కంటి ఆపరేషన్ చేయాలని డాక్టర్ల బృందం తెలిపింది. 10 మందిని కంటి ఆపరేషన్ కోసం తూడుకుర్తి కంటి ఆసుపత్రి వారు వాహనంలో తరలించారు. శిబిరంలో డాక్టర్లు ఎల్‌వీ.ప్రసాద్, నాగరాజు, సునిత, లక్ష్మి, సుబ్బరావు, వైద్య సిబ్బంది, గ్రామిక వికాస్ మండల కోఆర్డినేటర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన బందెన ఉర్సు ఉత్సవాలు

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో వెలసిన బందెనవాజ్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు శనివారం ముగిశాయి. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ముస్లిం మత పెద్దలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. ఉర్సు ఉత్సవాలల్లో ముస్లిం మత పెద్దలు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భక్తులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో తహసీల్దార్ కార్యాలయం

- నెర్రెలు బారి పెచ్చులూడుతున్న భవనం
- భయం గుప్పిట్లో ఉద్యోగులు, రైతులు
- సొంత భవనానికి నోచుకోని కార్యాలయం



శిథిలావస్థలో ఉన్న తహసీల్దారు కార్యాలయం

పాన్‌గల్: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతుంది. కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది రెండు పర్యాయలు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. మండల వ్యవస్థ ఏర్పాటు నుంచి నేటి వరకు కార్యాలయం సొంత భవనానికి నోచుకోవడంలేదు. మండల వ్యవస్థ ఏర్పాటు నుంచి నేటి వరకు అద్దె భవనాలలో కార్యాలయాన్ని కొనసాగించారు. 20 14లో మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న పాత పోలీస్‌స్టేషన్ భవనంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. భవనం ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో భవనం పెచ్చులూడుతుంది. దీంతో సిబ్బంది, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు భయంభయంగా కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం నూతన భవనానికి గతంలో నిధులు మంజూరు చేసిన స్థల సమస్యతో నూతన భవనం ఏర్పాటు కాకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో నూతన భవనాలకు నోచుకోవడంలేదు. ప్రభుత్వం భవనాల ఏర్పాటుకు భూమి కొనుగోలు చేసైన నూతన భవనాలు నిర్మించాలని, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని తహసీల్దారు కార్యాలయంతో పాటు పలుశాఖల కార్యాలయాలు నిర్మించేందుకు కృషి చేయాలని మండల వాసులు కోరుతున్నారు.



పెచ్చులూడిన పైకప్పు

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



కార్యాలయం శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతుండడం వాస్తవమే. భవన మంజూరుకు జిల్లా అధికారులకు నివేదించడం జరిగింది. జిల్లా ఆదేశాలు అందేవరకు కార్యాలయాన్ని కొనసాగిస్తాం. నూతన భవన ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావాల్సి ఉంది.

● చక్రపాణి, ఇన్‌చార్జి తహసీల్దార్

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

పెబ్బేరు: ప్రపంచ ఛాయ చిత్రదినోత్సవాన్ని మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధానచౌరస్తా సుభాష్‌చౌక్‌లో లూయిస్ డగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డులో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ నాగమల్లయ్యకు చైర్మన్ బుచ్చారెడ్డి సన్మానం చేశారు. గ్రామపంచాయతీలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు నాగమల్లయ్య, రహీం, ప్రీతిరామ తదితరులకు సర్పంచు అక్కిసుశీల సన్మానం చేశారు. అనంతరం ఫొటోగ్రాఫర్లు సర్పంచుకు సన్మానం చేశారు. ఫొటోగ్రాఫర్ల కోసం కమ్యూనిటీ భవనంకు కృషి చేస్తామని సర్పంచు వారికి చెప్పారు. కార్యక్రమంలో కర్రెస్వామి, మేకల ఎల్లయ్య, ఫొటో గ్రాఫర్లు ఈశ్వర్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, విజయ్, చంటి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చౌరస్తాలో లూయిస్‌డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రఫీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు ఈశ్వర్‌గౌడ్, ఫొటోగ్రాఫర్‌లు రాఘవేందర్, శ్రీనివాస్, అంజి, శేఖర్, అబి, గఫూర్, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఎల్లమ్మగుడికి నిరంజన్‌రెడ్డి విరాళం

శ్రీరంగాపురం: మండలంలోని కంభళాపురం యాదవులకు చెందిన ఎల్లమ్మగుడికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి రూ. 25వేలు పంపించారు. రెండు నెలల క్రితం కంభళాపురం తండాలో పల్లె బస్సు కార్యక్రమం సందర్భంగా యాదవులు ఎల్లమ్మ దేవత ఆలయం అసంపూర్తిగా ఉందని దృష్టికి తన వేతనం నుంచి రూ.25వేల ఇస్తామని ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఆ గ్రామానికి చెందిన మండల టీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గౌడనాయక్ ద్వారా వారికి అందించారు. గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.


దవాజీపల్లిలో సామూహిక వ్రతాలు

పాన్‌గల్: మండలంలోని దవాజీపల్లి లక్ష్మీనరసింహ్మ ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించినట్లు సరస్వతమ్మ చారిట్రబుల్ ట్రస్టు నిర్వాహకులు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శ్రావణ చివరి శనివారం కావడంతో ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించినట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రావణ మాసంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. వ్రతాల్లో గ్రామానికి చెందిన 21 దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యం

● రమేష్‌బాబు, సర్పంచ్, మల్లాయిపల్లి



పాన్‌గల్: మండలంలోని మల్లాయిపల్లి గ్రామ పంచాయతీల్లో సంపూర్ణ పారిశుధ్యానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ రమేష్‌బాబు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

పారిశుధ్యానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

పారిశుధ్యానికి కార్మికులను నియమించాం. ప్రతిరోజు రోడ్లను కాల్వలను శుభ్రం చేస్తున్నాం. రిక్షాలతో చెత్తను డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నాం.

తాగునీటి సమస్య ఎలా ఉంది..?

ప్రస్తుతం తాగునీటి సమస్య లేదు. భీమా కాలువ ద్వారా సాగునీరు అందడంతో భూగర్భజలాలు పెరిగి తాగునీటి సమస్య తీరింది.

మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నారా..?

మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకునేలా కృషి చేస్తున్నాం

కాలనీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఉపాధి హామీ ద్వారా మంజూరైన నిధులతో గ్రామంతో పాటు తండాలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాం. ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేస్తు స్వచ్ఛ పంచాయతీగా మార్చేందుకు కృషి చేస్తున్నాం.

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ గ్రామంలో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా.. మాకు ఉప్పందించండి..

కొత్తకోట	9948448441
ఆత్మకూర్	9490585256
మదనాపురం	9849625233
అమరచింత	9908208402
పెద్దమండడి	9704048031

మధ్యాహ్నభోజన ఏర్పాటుకు ఉద్యమిస్తాం

● ఏబీవీపీ జిల్లా నాయకుడు అజయ్‌కుమార్

కొత్తకోట: ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాటుకు విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని ఏబీవీపీ వనపర్తి జిల్లా నాయకుడు అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన కొత్తకోటలో ఆ సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తున్నా విద్యార్థులకు వసతులు కల్పించడంలో విఫలం అవుతుందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ ఆచరణలో పెట్టకపోవడం దురదృష్టకరం అన్నారు. కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేదిశగా ప్రయత్నం చేయాలని అధికారులు అధ్యాపకులపై ఒత్తిడి తెస్తున్నా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో వెనకబడుతున్నారని ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లల్లో కూడా పరిశుభ్రమైన నీరు, మెనూ పర్యవేక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టే వరకు విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేయడానికి ఏబీవీపీ నాయకులు సిద్ధమవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా నాయకులు పరమేష్, రాకేష్, మురళీ, ఆనంద్, నరేష్, పవన్‌కళ్యాణ్, హరీష్, వెంకటేష్, రాజవర్దన్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



కొత్తకోట: నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జునరావుకు శనివారం ఎంపీపీ గుంతమౌనిక సన్మానించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ఉత్తమ అధికారిగా పేరుపొందాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచు చెన్నకేశవరెడ్డి, బాలరాజు, నాయకులు గాడిల ప్రశాంత్, మోహన్‌కుమార్, మల్లేష్, వెంకటన్న గౌడ్, తరుణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

కమలేష్ చంద్ర కమిటీని అమలు పర్చాలి

మదనాపురం: తపాలా ఉద్యోగులకు కమలేష్ చంద్ర కమిటీని అమలు పరచాలని సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. తపాలా ఉద్యోగుల సమ్మెలో భాగంగా శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల వేతనాలను పెంచాలని, పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక బంద్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, పరమేశ్వర్, కురుమయ్య, సురేష్‌కుమార్, రుక్మద్దీన్, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

అమరచింత: మండల కేంద్రంలోని పాత ఎస్సీకాలనీలో శనివారం పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగు కాలువల్లో దోమల నివారణకు స్ప్రే.. ఫాగింగ్ మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ వంటి చర్యలు చేపట్టారు. అదే విధంగా స్వైన్‌ఫ్లూ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదడువాపు వ్యాధుల గురించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకకుండా నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటయ్య, పకీరప్ప, సూపర్‌వైజర్ సూర్యనారాయణ, పంచాయతీ సిబ్బంది కార్యదర్శి కృష్ణయ్య, ప్రభాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లో డే

ఆత్మకూర్: మండల కేంద్రంలో ఎంవీ. రామన్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎల్లో డేను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రత్యేక వేషాధారణలో పసుపుపచ్చని దినోత్సవం గూర్చి ఆట పాటలతో వివరించారు. వివిధ రంగులు వాటి ప్రాముఖ్యత తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచు గంగాధర్ గౌడ్, ఎంపీపీ, పాఠశాల చైర్మన్ శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపాల్ హన్సిశ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు

అమరచింత: శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా మండలంలోని సింగంపేట, మస్తీపూర్,నందిమళ్ల, నాగల్ కడుమూర్ గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింత, సింగంపేట ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మేర్వరాజు, అనిల్, మధు, వెంకటాపూర్, శ్రీను, నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు సుజాత, వెంకటన్న, భక్తులు పాల్గొన్నారు.



అమరచింత ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కోట్లాంజనేయ ఆలయంలో శ్రావణమాస పూజలు

కొత్తకోట: మండల కేంద్రంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాస చివరి శనివారాన్ని పురష్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో ఆంజనేయస్వామికి ఆకులపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం చేశారు. అనంతరం వెండి తొడుగుతో ఉన్న స్వామిని ట్రాక్టర్‌పై పట్టణంలో ఊరేగించారు. భక్తులు ఆలయంలో అఖండ భజన నిర్వహించారు. కార్యక్రమంలో పంతులు నాగన్న, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

కొత్తకోట: కనిమెట్ట గ్రామస్థులు శనివారం భక్తాంజనేయ ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. పాడి పంటలతో గ్రామం కళకళలాడుతూ ప్రజలు సంతోషంగా జీవించాలని ప్రతినెలా ఈ కార్యక్రమం చేస్తామన్నారు. కార్యక్రమంలో భీమా లక్ష్మణ్‌శెట్టి, పరుశరాములు, కోటీశ్వర్‌రెడ్డి, లక్ష్మి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

శ్రావణ మాస చివరి శనివారం ఆత్మకూర్ ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో ఆంజనేయస్వామి, మల్లపురం దేవాలయం తదితర గ్రామాల ఆలయాల్లో ప్రజలు ఉదయం నుంచే బారులు తీరారు. అనంతం భక్తులకు అన్నదానం చేశారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

కొత్తకోట: అమడబాకుల గ్రామ సమీపంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూప్‌లో చేరదలచుకున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గాయత్రి శనివారం కోరారు.

కేవీకే ఆధ్వర్యంలో సంకల్ప్‌సే సిద్ధి

మదనాపురం: మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నూతన భారత్ మంతన్, సంకల్ప్‌సే సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్యే చిట్టెంను విమర్శించడం తగదు

ఆత్మకూర్: ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డిని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి విమర్శించడం సరికాదని ఆత్మకూర్ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, విండో అధ్యక్షుడు గాడికృష్ణమూర్తి, అనిల్‌గౌడ్, ఎంపీటీసీ వెంకట నరసింహ్మారావు, మాసన్న అన్నారు. శనివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ తమ ఎమ్మెల్యేను రాజీనామా చేయమనడం సరికాదన్నారు. అప్పట్లో 11వేల ఓట్లతో గెలిచిన తమ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డిని కేవలం 73 ఓట్లతో అతికష్టంపై బయటపడిన ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆత్మకూర్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఆత్మకూర్ ఫొటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఫొటోగ్రాఫర్‌ల పరిస్థితిపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు జగన్, శ్రీరాములు, మణ్యం, నవీనశ్రీను, అనీల్‌కుమార్,శ్రీను, రాజు, రాజశేఖర్, లారెన్స్ తదితరులు ఉన్నారు.

కొత్తకోట: మండల కేంద్రంలోని ఫొటోగ్రాఫర్లు శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణచౌరస్తాలో కెమోర సృష్టికర్తల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పీజే, బాబు, ఫొటోగ్రాఫర్లు సలాం, సత్యం, చిన్న నాగన్న, శ్రీనివాసులు, రమేష్, జ్యోతి శ్రీనువాసులు, ముజీఫ్, అల్లాహుద్దీన్, బాలరాజు, చుక్కరెడ్డి, ఉస్మాన్, స్వామి పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

అమరచింత: ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని శనివారం ఫొటోగ్రాఫర్లు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తమను చేతివృత్తులుగా గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూం ఇళ్లునిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్ల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మహిపాల్, కార్యదర్శి శాలెంరాజు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా

భవాని : జయదేవ్

శ్రీదేవి : మాయమాల్

ఆత్మకూర్

హైటెక్: ఫిదా

మదనాపురం కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

మదనాపురం మండలాధికారులు

తహసీల్దార్	- 9100904738
గిర్దావర్	- 9848464658
ప్రభుత్వ వైద్యశాధికారి	- 9703810854
పశువైద్యాధికారి	- 7702771305
ఎస్సై	- 9652075545
రైల్వే స్టేషన్	- 08545-224147
ఎంపీడీవో	- 8008901095
వ్యవసాయాధికారి	- 7288894323
సీఐ	- 9440795737
ఏఈ పంచాయతీరాజ్	- 9440786555
ఏఈ విద్యుత్	- 9440813499

ఇంటర్వ్యూ

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

● రాజేష్, ఏఈవో



అమరచింత: సేంద్రియ ఎరువులు వాడకంతో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా భూసారం పెరుగుతుందని ఏఈవో రాజేష్ ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తెలిపారు.

సేంద్రియ ఎరువుల వాడకంతో ఎలాంటి లాభాలు ఉన్నాయి?

సేంద్రియ ఎరువుల వాడకంతో భూమిలోపల ఉన్న పంటకు మేలు చేసే కీటకాలు నశించకుండా ఉంటాయి. అదేవిధంగా సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు తినడం వల్ల ఎలాంటి అనారోగ్యాలను గురికాకుండా ఉంటారు.

ఎన్ని ట్రాక్టర్లు మంజూరయ్యాయి?

ఇప్పటివరకు రెండు ట్రాక్టర్లు వచ్చాయి. వాటిని మస్తీపూర్ గ్రామ రైతులకు అందజేశాం.

విత్తనాలు సబ్సిడీపై అందజేశారా?

వరికి సంబంధించి ఆర్ఎన్ఆర్ (తెలంగాణ సోన), బీపీటీ రకాలు సబ్సిడీపై ఆత్మకూర్ వ్యవసాయ కార్యాలయంలో రైతులకు అందజేశాం. మండల కేంద్రానికి రెండు భూసార కిట్లు వచ్చాయి. వాటిని ఒకటి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఉంచాం. మరొకటి నందిమల్ల గ్రామంలో ఉంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.


మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని విభజించాలి

- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి డిమాండ్


భూత్పూర్‌లో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రాఘవాచారి, ఉపాధ్యాయులు

భూత్పూర్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో నీళ్లు, నిర్వాసితులకోసం గొంతు విప్పుదాం, న్యాయాన్ని సాధిద్దామనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలాన్ని మార్చి 69 జీవోను అమలు పర్చాక ఉత్తర్వుల మేరకు జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని స్టేజ్-1గా చేపట్టాలని, అదే విధంగా శ్రీశైలంప్రాజెక్టు నుంచి చేపట్టే భాగాన్ని స్టేజ్-2గా ఏర్పాటుచేసి కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా ముంపు బాధితులు, రైతాంగాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాలమూరు పథకంలో నార్లపూర్ నుంచి డిండి పేరిట నీటిని తరలించే పథకాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కృష్ణానదీనీళ్లను తరలించాలనుకుంటే శ్రీశైలం కంటే నాగార్జున సాగర్‌లో ఎక్కువ నీళ్లుంటాయి కాబట్టి అక్కడినుంచి నల్గొండకు నీరు తీసుకుపోయేలా ఉంటే బాగుంటుందన్నారు. సుదీర్ఘ పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని పాలమూరు జిల్లాలో వలస లు అరికట్టడానికి ప్రధానంగా నీటి వనరులే ముఖ్యమని అది కృష్ణానది నుంచి జూరాలకు వచ్చే నీటి ద్వారా నారాయణపేట, కొడంగల్‌కు నీరందించాలని అలా కాకుండా పై జిల్లాల్లో ఉన్న పై భాగంలో ఎలాంటి ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయకుండా శ్రీశైలం నుంచి నార్లపాడ్, డిండి పేరిట నీటిని నల్గొండకు తరలించేందుకు అక్కడి రాజకీయ నాయకులు, పాలకులు ఎత్తుగడలు వేస్తున్నారని మన జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ విషయాన్ని ఎందుకు సీఎం దృష్టికి తీసుకెళ్లడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నో ఏళ్ల నుంచి పాలమూరు జిల్లా వలసలతో అల్లాడుతోందని, జిల్లాలో 35లక్షల బోరుబావులు వేసి రైతులు తీవ్ర నష్టపోయారని అలాంటి జిల్లాకు సాగునీరందించి ఆదుకోవాల్సిన అవసరముందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి కల్వకుర్తి, నెట్టెంపాడ్, బీమా, కోయిల్‌సాగర్, ప్రాజెక్టును సాధించుకోగా వాటి ద్వారా కొన్ని ప్రాంతాలకు మాత్రమే నీరందుతోందని జిల్లా వ్యాప్తంగా సాగునీరందాలంటే సంపూర్ణంగా పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని రాఘవాచారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వామన్ కుమార్, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వందనం శ్రీనివాసులు, స్థానిక ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డిలో రూ.2,500 కోట్ల స్కామ్

- బీజేపీ జాతీయ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డి సంచలన ప్రకటన

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మోటర్లు, పంపులలోనే రూ.2,500 కోట్ల అవినీతి జరిగిందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ స్కామ్‌కు పూర్తి వివరాలను ఆధారాలతో సహా వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇచ్చిన జీఓ ప్రకారం సర్వే చేసిన సంస్థ ఇచ్చిన డీపీఆర్ మేరకు పథకంలో ఐదు స్టేజీల్లో 26 పంపులు, మోటర్ల ఏర్పాటుకు గాను రూ.10,335 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. సాంకేతిక అనుమతుల దశకు వచ్చేసరికి నాలుగు స్టేజీల్లోనే పంపులు, మోటర్లను 31శ పెంచడంతో పాటు నిధులను రూ.17,343 కోట్లకు పెంచారని చెప్పారు. ఈ పంపులు, మోటర్లకు సంబంధించిన నాలుగు స్టేజీలకు రూ.14,466 కోట్లకు టెండర్లు ఖరారయ్యాయని తెలిపారు. రూ.60 కోట్ల విలువ చేసే పంపులను రూ.92 కోట్లకు, రూ.58 కోట్ల విలువచేసే మోటర్లను రూ.87 కోట్లకు పెంచడం ద్వారా మొత్తం ఈ ఒక్క విషయంలోనే రూ.2,500 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. డీపీఆర్‌కు భిన్నంగా ఈఎన్‌సీ ఆదేశాల మేరకు చీఫ్ ఇంజనీర్ సమీక్ష జరిపి, ధరలను పెంచారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ధరల రివ్యూ, రివైజ్ చేసిన ఈఎన్‌సీ తదితరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతిపై తాను సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశానని, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కాంట్రాక్టర్లకు అనుకూలంగా నివేదిక ఇచ్చిందని ఆరోపించారు. ధరల పెంపునకు, ప్రభుత్వంలోని వారికి ఎలాంటి సంబంధం లేకుంటే, ఈవిషయమై తక్షణమే విచారణకు ఆదేశించాలని, ఇందుకు సీఎం కేసీఆర్‌కు పక్షం రోజుల గడువిస్తున్నానని చెప్పారు. ఈ అవినీతిపై తాను సవివరంగా సీఎం కేసీఆర్‌కు రెండుసార్లు లేఖలు రాసినా ఎలాంటి స్పందనా లేదని, ఇప్పటికైనా ఈస్కామ్‌తో ప్రభుత్వంలోని వారికి ఎలాంటి సంబంధం లేకపోతే తక్షణమే విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ ఒక్క అవినీతిని నిరోధించినా పాలమూరు జిల్లాలో పేదలకు కనీసం 50 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు దక్కేవని నాగం వ్యాఖ్యానించారు. టీఆర్‌ఎస్ సర్కార్ అవినీతిని ఎండగడతామన్నారు. కోర్టులకు వెళ్లడంతో పాటు ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వీరి అవినీతి బాగోతాన్ని వివరించి ఉద్యమం చేపడతామని చెప్పారు. పోలీసు కేసులకు తాము భయపడబోమని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడతామని అన్నారు. ఇందుకోసం ఎంతవరకైనా పోరాడతామని నాగం స్పష్టం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, బురుజు రాజేందర్‌రెడ్డి, పడాకుల సత్యం, అచ్చిగట్ల అంజయ్య, ముత్యాల తిరుపతిరెడ్డి, రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో మెరుగైన వసతులు

- ఉమ్మడి జిల్లాలో కోటి ఆరు లక్షల సెస్ వసూలు
- గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ అయాచితం శ్రీధర్


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ అయాచితం శ్రీధర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : గ్రంథాలయాల్లో పాఠకులకు మెరుగైన వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ అయాచితం శ్రీధర్ అన్నారు. శనివారం మహబూబ్ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.2.99కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. కొత్తగా ఏర్పడ్డ వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లా కేంద్రాల్లో నూతన భవనాల ఏర్పాటు కోసం స్థలం ఇవ్వాలని ఆయా జిల్లాల కలెక్టర్లు కోరారని తెలిపారు. గద్వాలలో స్థలం ఇచ్చామని పేర్కొన్నారు. పాలమూరు జిల్లా కేంద్రంలో రాం మందిర్ సమీపంలోని పాత గ్రంథాలయ భవన స్థానంలో కొత్తహంగులతో భవనాన్ని నిర్మించేందుకు నేషనల్ లైబ్రరీ మెయిన్ టెనెన్స్ కింద రూ.52 లక్షలు మంజూరయ్యాయని టెండర్లు కూడా పూర్తయ్యాయని పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం కోటి ముప్పై లక్షలు సెస్ వసూలు కావాల్సి ఉండగా కోటి ఆరు లక్షల రూపాయలు వసూలైందని వివరించారు. విలేకరుల సమావేశంలో ఇటీవల నూతనంగా నియమితులైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సి.రాజేష్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌కుమార్, శారద, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు యాదయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన జాగృతి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్ : తెలంగాణ జాగృతి తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశమందిరంలో తెలంగాణజాగృతి ఆధ్వర్యంలో జాగృతి కళాంజలి కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాగృతి కీలక భూమిక పోషించిందన్నారు. బతుకమ్మ పర్వదినాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకే దక్కుతుందన్నారు. ఆంధ్ర ప్రభుత్వంలో మన కవులు గుర్తించబడలేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతనే వారు వెలుగులోకి వస్తున్నారని దీనికి కారణం తెలంగాణ జాగృతేనన్నారు. తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు వెంకటరాంమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాగృతి ప్రధానకార్యదర్శి చారి, జిల్లా ఇన్ చార్జి కృష్ణారెడ్డి, శ్రీదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ చెరుకుపల్లి రాజేష్, స్థానిక జడ్పీటీసీ శ్రీదేవి, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బెక్కెంజనార్దన్, సింగిల్‌విండో చైర్మన్ కొరమోనివెంకటయ్య, జాగృతి నాయకులు రాంచందర్‌జీ, ప్రభాకర్‌జీ, శ్యాంప్రసాద్, లక్ష్మీనారాయణ, భార్గవి, దేవి, శ్రీధర్, నవీన్, అరవింద్, హరికృష్ణ, రాంమోహన్ జీ, శివాజీ, కవులు రచయితలు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి


చిన్న లక్ష్మయ్య మృతదేహం

పాన్‌గల్: వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన రైతు, మాజీ వార్డు సభ్యుడు చిన్నలక్ష్మయ్య(50) గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని శనివారం టీఆర్‌ఎస్ నాయకులు జూపల్లి అరుణ్, సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ కళావతమ్మ, మాజీ సర్పంచ్ ఊశన్న, సీపీఎం మండల కార్యదర్శి శ్రీరామ్, లక్ష్మీనారాయణ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కళావతమ్మ డిమాండ్ చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కొల్లాపూర్‌లో ముసురు వర్షం

కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ముసురు వర్షం కురిసింది. చాలా రోజుల అనంతరం వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగుచేసిన పైర్లు వాడిపోయే దశకు చేరుకోవడంతో ప్రస్తుతం కురిసిన వర్షం ఎంతో ఊరట నిచ్చిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో నాల్గు రోజులపా టు వర్షాలు కురుస్తాయని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.



సినిమా సమాచారం

వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కోడేరు: స్థానిక మోడల్‌స్కూల్ ప్రవేశానికి శనివారం నిర్వహించిన పరీక్షకు 20మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమహస్ర తెలిపారు. ఉత్తీర్ణులైనవారి వివరాలను సోమవారం వెల్లడిస్తామన్నారు. విద్యార్థులు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో తీసుకొని రావాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

కోడేరు: ఎత్తం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం తట్టు, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలను సర్పంచ్ కృష్ణయ్య, హెచ్ఎం రామచంద్రయ్య, ఏఎన్ఎం వెంకటలక్ష్మిలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముక్కిడిగుండంలో హరితహారం

కొల్లాపూర్: మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామంలో శనివారం హరితహారంలో భాగంగా సర్పంచ్ శారద లోకేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ సత్యనారాయణలు మొక్కలు నాటారు. ముక్కిడిగుండంలో 500పైగా మొక్కలు నాటే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలి'

ఎల్లూరు(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని చెంచు పెంటల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని ఎల్లూరు సర్పంచ్ నిమ్మల నరసింహ శనివారం ఒక ప్రకటనలో కోరారు. చెంచు పెంటల్లో చెంచులు సీజనల్ వ్యాధుల మూలంగా రోగాలబారిన పడుతున్నందున వైద్యశిబిరాలద్వారా వారికి చికిత్స చేయాలని పేర్కొన్నారు. చెంచుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరారు.

బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా మద్ది

కొల్లాపూర్ రూరల్: బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడిగా మద్ది చంద్రకుమార్‌ను ఎన్నుకున్నారు. బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాథోడ్, మండల అధ్యక్షుడు హరిలాల్ నాయక్ ఆధ్వర్యంలో తన ఎన్నిక జరిగినట్లు మద్ది చంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

'సంక్షేమ పథకాల్లో రాష్ట్రం ముందుంది'

పెంట్లవెల్లి: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అన్ని రాష్ట్రాల కంటే ముందుందని జూపల్లి అరుణ్ అన్నారు. శనివారం కొండూరులో మిషన్ భగీరథ కింద మంజూరైన రూ.15లక్షల, 80వేలతో నిర్మించే వాటర్‌ట్యాంక్‌కు జూపల్లిఅరుణ్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్, కేతూరి వెంకటరాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల గౌడ యూత్ కమిటీ ఏర్పాటు

పెద్దకొత్తపల్లి: మండల గౌడ యూత్ కమిటీని గౌడ సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సలహాదారులుగా రామస్వామిగౌడ్, మధుసూదన్ గౌడ్, అధ్యక్షుడిగా మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా శివశంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రాఘవేంద్రగౌడ్, కోశాధికారిగా శివప్రసాద్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణయ్యగౌడ్, నరేందర్‌గౌడ్, రాజు గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో లూయిస్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

పెద్దకొత్తపల్లి: ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని మండల ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన లూయిస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఫొటో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఫొటో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, జహంగీర్, మద్దిలేటి, రాజేందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ వంతంట

- ఏళ్ల తరబడి వంట కష్టాలు
- కళ్లల్లో చూరుతున్న పొగ
- ఉడికీ ఉడకని అన్నం
- ఇబ్బందులెదుర్కొంటున్న వంట ఏజెన్సీలు



కోడేరు మోడల్ స్కూల్‌లో ఆరుబయట వంట చేస్తున్న మహిళలు

కోడేరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచడం, బడిబయట పిల్లలను బడికి రప్పించి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ నిర్వాహకులకు తలనొప్పి తెచ్చి పెడుతోంది. ప్రత్యేకించి వంటగదులు ఏర్పాటు చేయకపోవడంతో ఆరుబయటే వంట చేసే సమయంలో గాలి లేచి దుమ్ము, ధూళి పడితే అది తిన్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలొస్తాయోనని నిత్యం ఆందోళన మధ్యే భోజనం తయారుచేయాల్సివస్తోందని వంట మహిళలు పేర్కొంటున్నారు. మండలవ్యాప్తంగా పలు పాఠశాలల్లో వంట గదులు కరువయ్యాయి. దీంతో ఆరుబయట వంట కాల మూలంగా చెత్త చెదారం వంటల్లో పడుతోంది. వంటసామగ్రి దాచేందుకు ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యాశాఖాధికారులు మాత్రం ఈ విషయంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఖానాపూర్, కోడేరు మోడల్ స్కూల్స్, బాల్యానాయక్‌తండా తదితర పాఠశాలల్లో వంట షెడ్ల లేక ఏజెన్సీ నిర్వాహకులు ఆరుబయట వంట చేస్తుండంతో గాలితో మంటమండక అన్నం ఉడకడం లేదని వాపోతున్నారు. కొన్ని పాఠశాలల్లో ప్రహరీలకు తడికలు అడ్డం పెట్టుకొని వంటలు చేస్తున్నారు. వంట చేస్తున్నప్పుడు పొగ పాఠశాలలోకి వెళ్తొందన్నారు. ఎండాకాలం, వర్షకాలంలో వంటలు చేసేందుకు మరింత కష్టంగా మారిందన్నారు. అధికారులు స్పందించి వంట గదుల నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

వంట గదుల నిర్మాణం కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే వంట గదుల నిర్మాణానికి కృషి చేస్తాం.

- ఇలియాస్, మండల విద్యాశాఖాధికారి

వంట గదులను ఏర్పాటు చేయాలి



వంట చేసేటప్పుడు ఈదురు గాలులకు మంట మండక అన్నం ఉడకడం లేదు. అధికారులు స్పందించి వంట గదులను ఏర్పాటు చేయాలి.

- భాగ్యమ్మ

అధికారులు స్పందించాలి



ఆరుబయట వంటచేసేందుకు ఇబ్బందిపడుతున్నాం. అధికారులు వంట గదులను మంజూరుతోపాటు ప్రతి నెల వంట ఏజెన్సీ బిల్లులు చెల్లించాలి.

- వెంకటమ్మ

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ



కొల్లాపూర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

కొల్లాపూర్: గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అపశ్రుతులు చోటులేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కొల్లాపూర్ సీఐ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం స్థానిక మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను నిర్వహించేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, రాత్రి పది దాటితే సౌండ్ సిస్టమ్ బంద్ చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి.ఎక్బాల్, ఎంపీపీ నిరంజన్ రావు, జడ్పీటీసీ రామరావు, సీపీఐ జిల్లా నాయకులు ఎస్ఎండి ఫయాజ్, ఎస్ఐ సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో

గణేష్ ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ షేక్‌షఫీలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి గణేష్ నవరాత్రిఉత్సవాలు ప్రారంభం కానున్నదృష్ట్యా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్, అగ్నిమాపక, పోలీస్‌ల అనుమతి తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ఉత్సవాల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో

గ్రామాల్లో వినాయ చవితిని ప్రశాంతంగా కులాలు, రాజకీయాలకతీతంగా జరుపుకుకోవాలని సీఐ శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వినాయక ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విగ్రహాల మండపాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జనం సందర్భంగా డీజేలకు అనుమతి లేదన్నారు. సమావేశంలో ఎస్ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ చాంద్‌బాషా, వెంకటయ్య, శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో

చవితి ఉత్సవాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీఐ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, సర్పంచ్‌లు కొట్ల సురేందర్, ఉశేని, పోతుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ షేక్ షఫీ



కోడేరు: మండలంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ షేక్‌షఫీ శనివారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

మండల ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతోంది. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి ఒక పోలీస్‌ను నియమించి ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. గ్రామాల్లో ఏదైనా సమస్యలుంటే పరిష్కారానికి కృషిచేస్తున్నాం.

ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మూలంగా నేరాల సంఖ్య తగ్గిందా..?

ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మూలంగా నేరాల సంఖ్య చాలా వరకు తగ్గింది. ఫిర్యాదుదారులు స్టేషన్ వచ్చి సమస్యలను పరిష్కరించుకుంటున్నారు.

మండలంలో సారాపై చర్యలు తీసుకుంటున్నారా..?

మండలంలో ఎవరైనా సారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ ఆదేశానుసారం సారాను అరికట్టేందుకు కృషి చేశాం. మండలంలో ఎక్కడా నాటుసారాలేదు.

రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారా..?

రాత్రి వేళల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండలంలో ప్రతి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్నాం. ప్రతి గ్రామంలో పోలీస్ నిఘా ఏర్పాటు చేశాం. దొంగతనాలు గణనీయంగా తగ్గాయి.

హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారా..?

వాహనదారులు బండి కాగితాలతో పాటు హెల్మెట్‌ను వాడాలని అవగాహన కల్పిస్తున్నాం.

సినిమా గైడ్



బృందావన్	: గౌతమ్‌నందా
శ్రీరామ	: జయజానకీనాయక
శ్రీనివాస	: ఫిదా
శ్రీవెంకటేశ్వర	: నేనేరాజునేనుమంత్రి
శ్రీరంగ	: లై

వనపర్తిలో కూరగాయల ధరలు

టమాట	40	పచ్చిమిర్చి	40
కాకరకాయ	40	ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20	బెండకాయ	40
క్యారెట్	80	క్యాబేజీ	30
బీన్స్	80	బీరకాయ	40
బీట్‌రూట్	40	క్యాప్సికం	60
చెవులకాయ	30	దొండకాయ	30
వంకాయ	40	క్యాలీఫ్లవర్	40

వనపర్తి గ్యాస్ సమాచారం

వెంకటేశ్వర	94401 56789
సాయి గాయత్రి	08545-232235
శ్రీబాలాజీ భారత్	08545-230024

వనపర్తి మండలం

తహసీల్దార్	- 9000101531
ఎంపీడీవో	- 8008901099
వ్యవసాయాధికారి	- 7288894325
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	- 9100121978
పీఆర్‌ఏఈ	- 9052818476
ఐబీ ఏఈ	- 9701375942
పశువైద్యాధికారి	- 7702771430
ఎస్సై	- 9440904757
ఏపీవో	- 7095505100
ఏపీఎం	- 8790990879
ఎంఈవో	- 9550414427

అస్తవ్యస్తంగా డ్రైనేజీలు

● కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్
● పట్టించుకోని అధికారులు


ధ్వంసమైన డ్రైనేజీ

వనపర్తి పురపాలకం: పట్టణం లోని 17వ వార్డులోని తిరుమల కాలనీలో సమస్యలు తాండవిస్తున్నాయి. ఎక్కడ చూసిన సమస్యలతో దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీల సమస్య అధికంగా ఉంది. ఎక్కడ చూసిన డ్రైనేజీలు ధ్వంసమైపోయి కనిపిస్తున్నాయి. ఈ డ్రైనేజీలను నిర్మించి సుమారు 20 సంవత్సరాలకు పైగా కావడంతో అవి ధ్వంసమైపోయాయని దాంతో డ్రైనేజీలు నిండి మురుగు వాసన వెదజల్లుతుందని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అంతేకాకుండా డ్రైనేజీలను కనీసం 15 రోజులకు ఒకసారి కూడా శుభ్రం చేయడం లేదని, దీంతో ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. మరోవైపు రోడ్డు ప్రక్కనే ప్రమాదభరితంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉందని, దానికి కంచె లేకపోవడంతో అటు వైపు నుంచి వెళ్లాలంటే ప్రజలు భయందోళనను గురవుతున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.


కంచె ఏర్పాటు చేయాలి



కాలనీలో ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రక్కనే ఉండడంతో కాలనీ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు.

● నక్క రాములు, కాలనీ వాసి

డ్రైనేజీలకు మరమ్మత్తులు చేపట్టాలి



కాలనీలో చాలా వరకు డ్రైనేజీలు ధ్వంసమైపోయాయి. దీంతో మురుగు నీరు నిండి దుర్వాసన వెదజల్లుతుంది. ధ్వంసమైన డ్రైనేజీలకు మరమ్మత్తులు చేపట్టాలి.

● సుల్తాన్, కాలనీ వాసి

తిరుమలేషున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే


విద్యార్థిని సునీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి వ్యవసాయం: పెద్దగూడెం శివారు తిరుమలయ్య గుట్టపై కొలువైన తిరుమలేషుడిని శ్రావణ శనివారం పురష్కరించుకొని సాయంత్రం ఎమ్మెల్యే చిన్నారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అక్కడి నుంచి ఏకోపార్కుకు చేరుకొని పార్కును పరిశీలించారు. అనంతరం గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లి ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థినీ సునితను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు ధనలక్ష్మీ, తిరుపతయ్య, కిరణ్‌కుమార్, రాగివేణు,పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే

ఖిల్లాఘనపురం: మండలంలోని రుక్కన్నపల్లి గ్రామపంచాయతీకి చెందిన దొంతికుంటతండాలో ఎమ్మెల్యే చిన్నారెడ్డి శనివారం తాగునీటిని బోరును ప్రారంభించారు. తండాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన తండాలో రెండు బోరు బావులను వేయించారు. అనంతరం ఘనపురం గ్రామానికి చెందిన కాట మోని బాలస్వామి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. అతని భార్య అనితను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రమేష్, సర్పంచులు మణ్యంగౌడ్, నాగేంద్రం, ఎంపీటీసీ గోపాల్, పీనానాయక్, రాజు, మురళీధర్, దేవన్న ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా సామాగ్రి వితరణ


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు

వనపర్తి విద్యావిభాగం: పట్టణంలోని రాయిగడ్డకు చెందిన టీడీపీ నాయకుడు కాగితాల గిరి శ్రీసహస్ర పుట్టినరోజు సందర్భంగా కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, క్రీడాసామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కాగితాల గిరి కుమార్తె శ్రీసహస్రతో విద్యార్థుల సమక్షంలో పుట్టిన రోజు కేక్‌ను కట్ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నందిమల్ల శారద, తిరుమల్, టీడీపీ జిల్లా కన్వీనర్ బి.రాములు, పట్టణ అధ్యక్షుడు నందిమల్ల ఆశోక్, నాయకులు ఎండీ. గౌస్, నందిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరెకటికల సంఘం నూతన కమిటీ ఎన్నిక

వనపర్తిటౌన్: ఆరెకటికల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన భగవాన్‌జీరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారుతిగింగ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడి నర్సోజీ, యూత్ అధ్యక్షుడిగా తరుణ్, ఉపాధ్యక్షుడి క్రాంతికుమార్‌లను ఎన్నుకున్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో నేడు సెమినార్

వనపర్తి విద్యావిభాగం: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ప్రభుత్వ విద్యను విద్యార్థులు, తల్లిదండ్రులు అర్థం చేసుకొని, వినియోగించుకొని జ్ఞాన సమాజాన్ని నిర్మించుకోవాలని ఈ అంశంపై నేడు పట్టణంలోని దళితవాడ అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు స్వేరోస్ పట్టణ అధ్యక్షులు చిరంజీవి, మందరాము, అనితలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏకగ్రీవమైన మండల మహిళా సమాఖ్య పాలకవర్గం

● ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ
● నూతన అధ్యక్షురాలిగా తిరుపతమ్మ


పాలకవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మాజీ అధ్యక్షురాలు

వనపర్తి వ్యవసాయం: మండల మహిళ సమాఖ్య నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రెండు సంవత్సరాల కాలం పూర్తి కావడంతో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం కోసం శనివారం మండల మహిళా సమాఖ్య భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎన్నికల అధికారి సక్యనాయక్ హాజరయ్యారు. మండలంలో మొత్తం 51 మహిళ సంఘాలు ఉండగా సమావేశానికి నూతనంగా ఎంపికైన గ్రామ సంఘాల అధ్యక్షులు 42 మంది హాజరయ్యారు. సమావేశం నిర్వహించేందుకు కోరం ఉండ దంతో సమావేశాన్ని కొనసాగించి ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. సభ్యులందరు ఏకగ్రీవంగా నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కాశీంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాగమ్మతండాకు చెందిన తిరుపతమ్మను ఎన్ను కున్నారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా శారద, కార్యదర్శిగా గోవిందమ్మ, సహాయ కార్యదర్శిగా నర్మద, కోశాధికారిగా రే ణుకలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారి చేత మాజీ అధ్యక్షురాలు హేమలత ప్రమాణ స్వీకా రం చేయించారు. అనంతరం వారిని పూలమాల, శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సక్యనాయక్, హేమలత, ఏపీఎం బుచ్చన్నలు మాట్లాడుతూ మం డల మహిళ సమాఖ్య అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలన్నారు. సభ్యులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు.

టీఆర్‌ఎస్ వర్గాల్లో సంబురాలు

మండల మహిళ సమాఖ్యలో తమ వర్గానికి చెందిన సభ్యులు పాలకవర్గం పీఠం అధిష్టించడంపై టీఆర్‌ఎస్ వర్గాల్లో సంతోషం నింపింది. పూర్తిస్థాయిలో మెజార్టీ సభ్యులు టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మహిళలే కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. దీంతో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గాన్ని టీఆర్‌ఎస్ నాయకులు పురుషోత్తంరెడ్డి, శంకర్‌నాయక్, మాణిక్యం, వెంకట్రావ్, గోపాల్‌నాయక్, నరసింహ్మ, నరసింహ్మగౌడ్, భాస్కర్‌రెడ్డి, కురుమూర్తి, భగవంత్‌నాయక్, టీక్యానాయక్, శ్రీనునాయక్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మండల స్థాయి సెర్ప్ ఉద్యోగుల సార్వత్రిక సమ్మె

వనపర్తిటౌన్: జిల్లాలోని మండల స్థాయి ఉద్యోగుల సమస్యలను పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న మండలస్థాయి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను చేపట్టారు. శనివారం ధర్నాచౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెర్ప్ జిల్లా అధ్యక్షుడు మునీందర్, కార్యదర్శి రాధ, ఐకేపీ మహిళా అధ్యక్షురాలు అంజనమ్మలు మాట్లాడుతూ మండల స్థాయిలోని సెర్ప్‌లో గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలు తీసుకొని విధులు నిర్వహిస్తున్నామన్నారు. మా సమస్యల గురించి అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్‌లు ఒక్కొక్కరికి 3వేల నుంచి 8వేల వేతనాలు ఇస్తున్నారని ఆరు నెలలకొకసారి వేతనాలు చెల్లించి మా జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కోశాధికారి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నవిత, అనిత, నర్సింహ్మ, శిల్పలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రతి విద్యార్థి చదువుపై ప్రత్యేక శ్రద్ధ

● మహిపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, యూపీఎస్, వల్లభ్‌నగర్



వనపర్తి పురపాలకం: పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి బాగా చదివేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వల్లభ్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహిపాల్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

పాఠశాలలో సరిపడ తరగతి గదులు ఉన్నాయా..?

పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేవు. కేవలం 3 గదులు మాత్రమే ఉన్నాయి. పూర్తిస్థాయిలో గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.

వంటగది ఉందా..?

విద్యార్థుల కోసం చేసే మధ్యాహ్న భోజనం చేయడానికి వంటగది శిథిలావస్థలో ఉంది. ముందే వర్షాకాలం కావడంతో వర్షపునీరు ఆ వంటగదిలో కురుస్తుంది. దీంతో వంట వండడానికి ఇబ్బందిగా ఉంది. ఉన్నతాధికారులకు తెలపడం జరిగింది

ఇంగ్లీష్ మీడియానికి సరిపడ పుస్తకాలు ఉన్నాయా..?

ఉచిత ఆంగ్లం విద్యలో చదివే విద్యార్థులకు గణితం, ఈవీఎస్ పుస్తకాల కొరత ఉంది. వెంటనే పుస్తకాలు సరఫరా చేస్తే విద్యార్థులకు మేలు జరుగుతుంది.

- 50 ఎకరాల్లో విస్తరించిన ప్రాంతం
- అరుదైన జీవ జాతులు, ఔషధ మొక్కలకు నిలయం
- నెమళ్లు, రామ చిలుకలు, కింగ్ ఫిషర్‌లతో రెట్టింపవుతున్న అందం



తెలుపు తోండ


రేల (ఔషధ మొక్క)



ల్యుకస్ ఇస్నరా



అటక మామిడి



పాముల పుట్ట



కొండ పిండి

జోగు రామన్న గుట్టపై జీవ వైవిధ్యం


గుట్ట పరిసరాలు సంరక్షించాలి



జొన్న రామన్న గుట్టపై ఎన్నో ఔషధ, అరుదైన మొక్కలు ఉన్నాయి. తెలంగాణ ప్రాంత వాతావరణ పరిస్థితులలో పెరిగే మొక్కలన్నీ ఇక్కడ ఉన్నాయి. ఇప్పటి వరకు 67 రకాల ఔషధ మొక్కలు, 18 రకాల పక్షి జాతులు, 9 రకాల క్షీరద జాతులు, 12 రకాల సరిసృపాలను గుర్తించాం. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని జీవ వైవిధ్య జోన్‌గా గుర్తించి, సంరక్షణ చర్యలు చేబడితే అరుదైన జీవ జాతులు అంతరించకుండా కాపాడవచ్చు.

- వార్ల మల్లేశం, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ఎంఫిల్, బీఈడీ, కోస్గి

కోస్గి రూరల్: మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలం బొలవానిపల్లి పంచాయతీ పరిధిలో పీసీ తండాకు సమీపంలో జొన్న రామన్న గుట్ట ఉంది. ఈ ప్రాంతం కోస్గి పట్టణానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది. 50 ఎకరాలకుపైగా విస్తరించిన ఈ గుట్ట అరుదైన మొక్కలు, జంతువులు, కీటకాలు, పక్షులకు నిలయంగా మారింది. ఎత్తయిన ఈ గుట్ట పైభాగంలో ఓ చివరన రామలింగేశ్వర స్వామి ఆలయం ఉంది. ఎటా శివరాత్రిన అక్కడ జాతర ఉత్సవాలను నిర్వహిస్తారు. రెండు పెద్ద బండ రాళ్ల కింద, మరో విశాలమైన బండ రాయిపై నీరు నిలుస్తుంది.



గుట్టపై వెలసిన దేవాలయం

అక్కా చెల్లెళ్ల గుట్టలు

ఆలయానికి కొంత దూరంలో ఎత్తయిన ప్రాంతంలో ఎదురెదురుగా రెండు వరుసల గుట్టలు ఉంటాయి. పెద్ద బండరాళ్లను ఒక దానిపై ఒకటి పేర్చిన వీటిని అక్కా చెల్లెళ్ల గుట్టలుగా గిరిజనులు పిలుస్తారు.

ఔషధ మొక్కలు

గుట్టపై ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే పలు రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి. కొండ పిండి, నేల పిప్పలి, రేల, విషముష్టి, ఆరె, పాత గరుడి, ముండ్రగప్పకాయ, దూలగొండి, వొడిసె, నేలవాము, ముక్కతుమ్మడు తీగ, తెడ్ల పాల, గచ్చ, పిప్పళ్ల తీగ, సుగంధి పాల, వాక్కయ, సోమిడి పాచి తీగ, వెంపల్లి, తిప్ప తీగ ఉన్నాయి. వీటితో పాటు అటక మామిడి, బురుగు తీగ, పెంట చెన్నంగి, కురసవాము, మేకమేయని ఆకు, వేగిస లభిస్తాయి. మందుల తయారీలో వీటి ఆకులు, వేర్లు, గింజలు, కాండం, పువ్వులను ఉపయోగిస్తారు. ఇంకా ఇల్లింత, తుంకి, సీతాఫలం, నేరేడు వంటి పండ్ల మొక్కలు కూడా ఉన్నాయి. వర్షకాలంలో మాత్రమే అగుపించే ప్రత్యేకమైన మొక్కలు ప్రస్తుతం అటవీ పరిసరాలకు మరింత శోభను తెచ్చిపెట్టాయి. పరాన్న జీవిగా బతికే కస్కుటా మొక్కలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముశ్రీఫా 10వ తరగతి విద్యార్థులను గుట్టపైకి తీసుకెళ్లి చెట్ల గురించి వివరించినట్లు కోస్గి పట్టణ జీవశ్రాస్త ఉపాధ్యాయుడు మల్లేశం తెలిపారు.

అందమైన పక్షులు

తెలంగాణ ప్రాంతానికే పరిమితమైన ఎన్నో రకాల పక్షులకు ఈగుట్ట ఆవాసంగా మారింది. బ్రరెంక, గుడ్ల గూబలు, డేగలు, గద్దలు, గువ్వలు, కోయిలలు, పావురాలు, నెమళ్ళు, కముజులు, బుర్క పిట్టలు, రామ చిలుకలు, కింగ్ ఫిషర్ ఇక్కడ కనిపిస్తాయి. గూళ్లు, బొరియలు వంటి వాటికి ఈప్రాంతం అ నుకులంగా ఉండ డంతో కొత్త జీవులు వచ్చి చేరుతున్నాయి.

- కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించిన చరణ్ రాజ్
- బీసీ వసతిగృహంలో ఉంటూ విద్యాభ్యాసం
- మొదట ఐదు రోజుల శిక్షణ
- డార్జిలింగ్‌లోని హిమాలయ మానిటరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు ఎంపిక

ఎవరెస్టే ధ్యేయం



కిలిమంజారో పర్వతంపై జాతీయ జెండాతో చరణ్‌రాజ్

అచ్చంపేట : పట్టుదల, క్రమశిక్షణతో ముందుకెళ్లడం తెలుసు. లక్ష్యసాధనలో పేదరికం, భయం, ఆందోళనలు ఏవి అడ్డు రావంటున్నాడు చరణ్‌రాజు. ఇటీవల ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన తొలి తెలంగాణ బిసి వెల్ఫేర్ విద్యార్థి కావడం విశేషం. 2016 సంవత్సరంలో నవంబర్ మాసంలో రేనాక్ పర్వతం అధిరోహించి పట్టు వదలని విక్రమార్కుడిలా ఎవరెస్ట్ శిఖం ఎక్కాలనే ఆశయంతో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో బిసి వెల్ఫేర్ అధికారుల సహకారంతో కిలిమంజారో పర్వతాన్ని ఎక్కే అవకాశం వచ్చింది. లక్ష్యసాధనలో వెనకడుగేయని చరణ్‌రాజ్ కుటుంబనేపథ్యం మాత్ర పేదరికంలో కొట్టుమిట్టాడుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్ పరిధిలోని ఉప్పునుంతల మండలం పిరాట్వానిపల్లి గ్రామానికి చెందిన పెద్దేటి నిరంజన్, జయమ్మల ముగ్గురు సంతానం కాగా వారిలో చిన్నవాడైన చరణ్‌రాజ్ సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని కేశవ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్‌లో బిఎస్సీ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు.

బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో ఉంటూ తన చదువు కొనసాగిస్తున్న నేపథ్యంలో రూమ్‌మేట్‌గా ఉన్న సాధనపల్లి ఆనంద్‌కుమార్‌తో పరిచయం ఏర్పడింది. ఆనంద్‌కుమార్ గతంలో ఎవరెస్ట్ శిఖరం ఎక్కిన వాడు కావడం వల్ల ఎలాగైనా తాను కూడా ఎవరెస్ట్ పర్వతాన్ని ఎక్కాలన్న తలంపు మదిలో మెదలడంతో ఆలోచన వచ్చిందే తడవు భువనగిరి ట్రిసెంట్ అడ్వెంచర్ రాక్ క్లైంబింగ్ స్కూల్‌లో శేఖర్‌బాబు అనే కోచ్ వద్ద మొదట ఐదు రోజులు శిక్షణ పొంది రెండవ సారి పది రోజుల శిక్షణ పొందాడు. 2015 ఆగస్టులో డార్జిలింగ్‌లోని హిమాలయ మానిటరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు ఎంపికయ్యాడు. తదుపరి శ్వాస నియంత్రణపై నాలుగు రోజుల శిక్షణ తీసుకొని రేనాక్ పర్వతం అధిరోహించాడు. ఎన్ని ఒడిదుడుకొలిచ్చినా పంతాన్ని వీడకుండా ముందుకెళ్తున్నాడు.

సహకరించని ప్రభుత్వం

పర్వతారోహణ చేయాలనే లక్ష్యం తన ముందు మెదలాడుతున్న గతంలో ప్రభుత్వం సహకరించకపోవడంతో తను అనుకున్న లక్ష్యానికి కాలయాపన కొనసాగిందని చరణ్‌రాజ్ వాపోయారు. జూలై16, 2017న దరఖాస్తు చేసుకోగా తక్షణం ప్రభుత్వం నుండి అనతి కాలంలోనే 3లక్షల రూపాయల మంజూరు చేయించింది. బిసి వెల్ఫేర్ కార్యదర్శి అశోక్‌కుమార్, కమిషనర్ శ్రీనివాస్, అడిషనర్ డైరెక్టర్ అలోబ్‌కుమార్ బాధ్యతలు తీసుకొని ఆగస్టు8 2017లో కిలిమంజారో కోసం పంపించారు. 2017 ఆగస్టు 15న కిలిమంజారో పర్వతం జెండావిష్కరించి 18న హైదరాబాద్‌కు చేరుకొని, జో గురామన్న, బీసీ వెల్ఫేర్ అధికారులు సన్మానించారు.

షెర్పాసే దిక్కు

పర్వాతరోహణ చేసేటప్పుడు గైడ్‌తో పాటు షెర్పాలు వెంబడి ఉంటారు. పర్వాతరోహణ చేసే వ్యక్తి ఎలాంటి ఆపదొచ్చినా, సమస్య వచ్చినా షెర్పాలు తగు సూచనలు, సలహాలిస్తూ ముందుకు తీసుకెళ్తుంటారు. షెర్పా లేనిది ఈ సాహసయాత్ర ముందుకు సాగదని చరణ్‌రాజ్ కాంతపదంగా చెప్తున్నారు.

లక్ష్య సాధనకు కృషి

ఎవరెస్ట్ పర్వతం ఎక్కాలంటే దాదాపు రూ.35 లక్షలు ఖర్చవుతుంది. ప్రభుత్వం సహకరిస్తే త్వరలో నా లక్ష్యాన్ని చేరుకుంటా బీసీ వెల్ఫేర్ అధికారులకు మంచి గుర్తింపు తీసుకు వస్తాను. నేను పుట్టి పెరిగిన నా ప్రాంతానికి గుర్తింపు తీసుకురావడం నాముందున్న కర్తవ్యం. అందరు సహకరిస్తే నా లక్ష్యసాధనలో వెనకడుగు వేయకుండా ముందుకెళ్తాను.



మురుగునీటిని నిల్వ చేసేందుకు ఏర్పాటుచేసిన ట్యాంక్

● ఇక్కడే మొదటిసారి

- మున్సిపల్ కమిషనర్ దేవ్‌సింగ్ నాయక్

మురుగునీటిని మొక్కల ద్వారా శుద్ధి చేసే ప్లాంట్‌ను మొదటిసారి ఇక్కడే ఏర్పాటుచేయడం జరుగుతుంది. దీనివల్ల మురుగునీరు శుద్ధి కావడంతో పాటు ఆ నీటిని పార్క్‌లో మొక్కలు పెంచడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందించుకోవచ్చు. శుద్ధి చేసిన నీటిని తాగడానికి మినహా అన్ని అవసరాలకు వినియోగించుకోవచ్చు.



మురుగునీటిని శుద్ధి చేయడానికి పెంచుతున్న మొక్కలు

మొక్కలతో.. మురుగునీటి శుద్ధి

● శుద్ధి చేసిన నీటితో పార్క్‌లో పచ్చదనం ● లక్ష్మీనగర్ కాలనీలో పైలట్ ప్రాజెక్ట్ ● నీటి శుద్ధికి నాలుగు రకాల జాతుల మొక్కలు

మహబూబ్‌నగర్: వృక్షాలు కార్బన్ డైయాక్సైడ్‌ను పీల్చి ఆక్సీజన్ ను విడుదల చేస్తాయి... మొక్కలను పెంచడం వల్ల వర్షాభావ పరిస్థితులను అధిగమించవచ్చు... ఇది అందరికీ తెలిసిందే.. అయితే మొక్కల ద్వారా మురుగునీటిని శుద్ధ జలాలుగా మార్చవచ్చు.. శుద్ధి చేసిన ఆ నీటితో పార్క్‌లలో మొక్కలను పెంచవచ్చు.. పాలమూరులో ప్రయోగాత్మకంగా వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా ప్రస్తుతం మురుగునీటిని శుద్ధి చేసే కార్యక్రమం చేపడుతున్నారు. మొక్కలు మురుగునీటిలోని మురుగును తీసుకుని శుద్ధ జలాలలను విడుదల చేస్తాయి. ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలుచేసి విజయవంతం చేసిన ఈ ప్లాంట్‌ను శనివారం జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రారంభించారు.

జిల్లా కేంద్రం లక్ష్మీనగర్‌కాలనీలో ఉన్న మున్సిపల్ ఖాళీ స్థలంలో రూ.10 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. బ్లూ డ్రాప్ ఎన్విరో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ప్లాంట్‌ను నిర్వహిస్తోంది. ఈ ప్లాంట్ పక్కనే ఉన్న నాలాలోని మురుగునీటిని ప్లాంట్‌కు మోటార్ ద్వారా నీటిని మళ్లిస్తున్నారు. అక్కడ ఒక వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటుచేసి నాలా నుంచి ట్యాంక్‌లోకి పైప్‌లు వేసి మురుగునీటిని అందులోకి తరలిస్తారు.. మూడు బ్లాక్‌లలో నాలుగు రకాల జాతుల మొక్కలను పెంచుతున్నారు. రాజమండ్రి నర్సరీ నుంచి కెన్నా ఇండికా, సైపరస్ అల్టర్‌ని ఫోలియస్, సైపరస్ పపైరస్, తాలియా గెనిక్యూలేట్ తెచ్చిన నాలుగురకాల జాతులు రాళ్లల్లో పెరుగుతాయి. ఒక మీటర్ లోతులో కంకర రాళ్లను నాలుగు లేయర్లుగా వేస్తారు. అడుగుల పాలిథిన్ కవర్ వేస్తారు. దీని జీవితకాలం 35 సంవత్సరాలు ఉంటుంది. మూడు బ్లాక్‌లో మొక్కలు నాటి ట్యాంక్ నుంచి మురుగునీటిని ఈ మొక్కలకు వదులుతారు. మొదటి బ్లాక్‌లో మురుగును తీసుకుని కొంత శుద్ధి చేసిన నీరు రెండో బ్లాక్‌లోకి వస్తుంది.. అక్కడి మొక్కలు మరికొంత మురుగును తీసుకుని ఇంకాస్త శుద్ధ జనాలలను విడుదల చేస్తాయి. మూడో బ్లాక్ ఉన్న మొక్కలు మిగిలిన మురుగును తీసుకుని శుద్ధ జలాలను విడుదల చేస్తాయి..ఈ శుద్ధి చేసిన జలాలు చివరకు ఓ తొట్టిలోకి వెళతాయి. ఈ నీటిని పార్క్‌లో మొక్కలు పెంచుకునేందుకు, పచ్చదనాన్ని పెంపొందించుకునేందుకు వినియోగించవచ్చు. ఒకరోజు 10 కెఎల్‌డి(కిలో లీటర్ ఫర్ డే)ల నీటిని శుద్ధి చేస్తారు.

ఇలాంటి ప్లాంట్‌తో మురుగునీటికి చెక్

పట్టణంలో మరికొన్ని చోట్ల ఇలాంటి ప్లాంట్‌లను ఏర్పాటుచేయడం వల్ల మురుగునీటిని చాలావరకు ఎక్కడికక్కడే నివారించవచ్చు. దీనివల్ల పారిశుధ్య సమస్యలను చాలావరకు తీర్చవచ్చు. నాలా వెంట మురుగునీరు పారడం వల్ల దోమలు, పందులు అందులో స్వైరవిహారం చేయడం వల్ల పక్కన ఉన్నవారు అనారోగ్యాల భారిన పడుతుంటారు..అంటువ్యాధులు ప్రభలుతుంటాయి.. మురుగునీటిని ఎక్కడికి మళ్లించాలో కూడా అర్థం కాని పరిస్థితి ఉంటుంది. ఇలాంటి ప్లాంట్ వల్ల మురుగునీటిని ఎక్కడికక్కడ నివారించవచ్చు. పైలట్ ప్రాజెక్ట్‌గా మొదట ఇక్కడ వేస్ట్ వాటర్ ప్లాంట్ విజయవంతమైతే మరికొన్నింటిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలున్నాయి.



శుద్ధికి ముందు.. శుద్ధి తరువాత

నిమజ్జనం ఎరుగని ఏకదంతుడు

● మట్టి విగ్రహాలకు నారాయణపేట నిలయం

● వందల ఏళ్లుగా పూజలందుకుంటున్న గణనాథులు

● పలు ఇళ్లల్లో స్వామి వారికి వంశపారంపర్యంగా ఆరాధన


నారాయణపేట: పాలమూరు జిల్లాలోనే ఆధ్యాత్మిక పట్టణంగా పేరొందిన నారాయణపేటకు మట్టి గణపతుల విషయంలోనూ ఓ ప్రత్యేకత ఉంది. నైజాం పాలన నుంచే ఇక్కడ గణేష్ ఉత్సవాలు కొనసాగుతుండడం విశేషం. వినాయక చవితి పర్వదినాన యువజన సంఘాల వారు వాడవాడలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి కొందరు మూడ్రోజులు, మరికొందరు ఐద్రోజులు, ఇంకొందరు 11 రోజులు పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం సర్వసాధారణం. అయితే నిమజ్జనం ఎరుగని మట్టి వినాయక విగ్రహాలు కూడా నారాయణపేటలో ఉండడం ప్రత్యేకం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించాలని పలువురు సూచిస్తున్న ప్రస్తుత తరుణంలో వందల ఏళ్లుగా నిత్యపూజలందుకుంటున్న పట్టణానికి చెందిన విగ్రహాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

400 ఏళ్ల నుంచి ప్రత్యేక పూజలు..



స్థానిక మూల హనుమాన్ దేవాలయం వద్దనున్న ప్రస్తుత తహసీల్దార్ జ్ఞానేశ్వర్ దేవ్‌జీ నివాసంలో దాదాపు 400 ఏళ్ల పైబడిన పురాతన మట్టి వినాయకుడు కొలువై ఉన్నాడు. తమ పూర్వీకులు ధీరానాథ మహారాజ్ కాలం నుంచి ఈ గణపయ్యకు నిత్యపూజలు జరుపుతున్నట్లు ఆ ఇంటిపెద్ద పద్మాకర్ దేవ్‌జీ పేర్కొంటున్నారు.

350 ఏళ్ల మట్టి వినాయకుడు..



బ్రహ్మణ్‌వాడీలోని విశ్రాంత ఎస్‌బిహెచ్ అధికారి కిశోర్‌కుమార్ గవార్ నివాసంలో దాదాపు 350 ఏళ్లుగా పురాతన మట్టి వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్నారు. వీరు కూడా తమ పూర్వీకుల నుంచి మట్టి గణేష్ ప్రతిమను ఆరాధిస్తూ వస్తున్నారు. జీర్ణమైన వేద గ్రంథాలను పొడిగా చేసి మింత్యాలు దంచి ఈ రెండింటి మిశ్రామాన్ని మృతికలో కలిపి తమ పూర్వీకులు ఈ విగ్రహాన్ని తయారు చేసినట్లు కిశోర్‌కుమార్ గవార్ పేర్కొంటున్నారు.


పేటకు రెండో కాశిగా పేరుంది..



నారాయణపేట రెండో కాశీగా పేరొంది. కాశీలో ఎంతటి పండితులు ఉండేవారో ఆ స్థాయిలో ఇక్కడ వేద పండితులు ఉండేవారంట. నిత్యాగ్నిహోత్రం నిర్వహించిన బ్రాహ్మణ కుటుంబాలు గల ఈ ప్రాంతంలో వేదాలను అనాధిగా అనుసరిస్తూ వస్తున్నారు. శాస్త్రాలో మృతిక అనగా మట్టి గురించి ఎన్నో విశేషాలు చెప్పబడ్డాయి. ఇక్కడి ప్రాంతంలో మృతిక శివలింగం, మృతిక గణపతిని విశేషంగా పూజించడం అనాధిగా వస్తోంది. అందులో భాగంగానే మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించుకొని తరతరాలుగా నిత్యపూజలు చేస్తూ ఆరాధిస్తున్నారు. విశేషమిటంటే ఈ గణపయ్యలు నిమజ్జనం ఎరుగరు.

● ఊట్కూర్ శాంతానంద్ పురోహిత్,శక్తిపీఠం వ్యవస్థాపకుడు, నారాయణపేట

13వ దశాబ్దపు వినాయకుడు..



పేటకు చెందిన పళ్ల అన్నప్ప దీక్షిత్ నివాసంలో 13వ దశాబ్దపు పురాతనమైన మట్టి వినాయక విగ్రహం దర్శనమిస్తుంది. నాటి నుంచి నేటి వరకు వంశపార పర్యంగా దీక్షితులు నిత్య పూజలను చేస్తూ వస్తున్నారు. ఈ గణపతిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వినాయకచవితి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సంకష్ఠ చతుర్దశి, సోమవారాల్లోనూ విశిష్ట పూజలు చేస్తారు.

600 ఏళ్ల నాటి మట్టి ప్రతిమ..



స్థానిక సుభాష్‌రోడ్ సంత్‌మత్ రామాలయ ఆవరణలోని ఊట్కూర్ యజ్ఞ నారాయణ పురోహిత్ నివాసంలో 600 ఏళ్ల పైబడిగా మట్టి వినాయకుడు కొలువై ఉన్నాడు. ప్రాచీన మృత్తికా గణపతిగా పేర్కొంటున్న ఈ ప్రతిమకు ప్రతి సంకష్ఠ చతుర్ధశిన ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షలించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్ .

ఐక్యూ 162..
భాషలు 5



తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్ ' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్



ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?






జవాబులు

చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

దారి కనుక్కోండి




జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

బొమ్మ గీయండి





డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్ లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్ లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్ ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్ ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్ .

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లూ, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్ కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్ గా ఉన్న లక్ష్యసేన్ కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్

శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది.



'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్ కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్ శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్ట్‌లు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్ శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)
పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
= ?
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
$\therefore\ ?=169$

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
$=\frac{117+9-80}{26}$
$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
$=(21\times207\times7)\div(196\times23)$
$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
$=\frac{(110+64+16)^2}{100}+375+544$
$=\frac{36100}{100}+919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
$=\frac{1}{10}\times290$
= 29

8. (2) Required percentage (%)
$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
$=\left(\frac{27}{66}\times100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
= 50.29 %
≈ 50%

(11-15) :


11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :
$19+2\times2^3=35$
$35+2\times3^3=89$
$89+2\times4^3=217$
$217+2\times5^3=$ **467**
$467+2\times6^3=899$


15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8-x$
ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
$\Rightarrow 32-4x-3x=4$
$\Rightarrow 7x=28$
$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$=2\times\frac{22}{7}\times3.5=22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
$\Rightarrow 20x+10x=1980$
$\Rightarrow 30x=1980$
$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్ జీసీ

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్ జీసీ) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలు: 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్‌డీ/ హెచ్ ఆర్ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పీఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ఖాళీలు: 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ ఖాళీలు: 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్ / రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్ జీసీకి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్ ఎఫ్ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్ ఎఫ్ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్ ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబీఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబీఏ/ పీజీడీబీఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్ / దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్ ఎల్ఎస్ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ ఎల్ఎస్ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబీఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ASIAN Laxmikala Cinepride - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

ASIAN Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

ASIAN Cinemas Attapur అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

ASIAN Radhika కాప్రా 10.30,1.25,7.25,10.30

ASIAN Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

ASIAN Cine Square Uppal - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

ASIAN Shah Shahenshah ఎ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR Inorbit Mall 10.20,1.30,4.40,7.50,11.00

PVR RK Complex బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR Central Mall ఎ/సి - 10.20,1.30,7.50,11.00

PVR Froum Mall 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX 11.15,1.00,4.10,7.25,10.40

INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10

BIG Cinemas Ameerpet 10.10,4.00,7.10,10.20

BIG Cinemas Shameerpet ఎ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis Kukatpally 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis CCPL - Malkajgiri 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis Attapur 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI Secunderabad ఎ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

Miraj Cinemas 11.30,2.30,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK Multiplex L.B.Nagar 11.00,4.30,7.30,10.00

ASIAN Cinemas - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

- వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC **ప్రతిమ** - కరీంనగర్ 11.00,7.35

ఇన్‌స్పైర్ అవార్డుకు దరఖాస్తు చేసుకోండి

● డీఈఓ సుశీంధర్‌రావు

వనపర్తి విద్యావిభాగం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇన్‌స్పైర్ అవార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి సుశీంధర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ, రెసిడెన్షియల్ హెచ్‌ఎంలు కూడా అర్హులేనని సెప్టెంబర్ 15 వరకు గడువు ఉందన్నారు.

మాటలకందని భావం..ఫొటో

● ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

● ఫొటో జర్నలిస్టులతో కలిసి కేక్ కట్ చేసిన కలెక్టర్

వనపర్తి అర్బన్: కొన్ని సందర్భాల్లో మాటలకు అందని భావాన్ని ఒక్క ఫొటోతో చెప్పవచ్చని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఫొటోజర్నలిస్టులు ఆమెతో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఫొటోజర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. సాధారణ ఫొటోలతో పాటు మనసును కదిలించే ఫొటోలు తీసి ప్రపంచానికి చూయించడంలో ఫొటో జర్నలిస్టులదే కీలకపాత్ర అన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ రవీందర్‌రెడ్డి, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ యాదగిరి, ఫొటో జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి మహ్మద్ యూసుఫ్, సాక్షి యాదిరెడ్డి, నమస్తే తెలంగాణ వినోద్, ఈనాడు రాము, సూర్య రమేష్, డీపీఆర్‌వో ఫొటోగ్రాఫర్ మూర్తి ఉన్నారు.

ఎస్పీ ఆకస్మిక తనిఖీ



పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ


చిన్నంబావి: మండలకేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను శనివారం ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును అడిగితెలుసుకున్నారు. అనంతరం హరితహారంలో భాగంగా పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూరల్ పరిధిలోని పోలీసు స్టేషన్‌లకు నిర్వహణ నిమిత్తం రూ.50వేలు, అర్బన్ ఏరియాలలోని పోలీసు స్టేషన్‌లకు రూ.75వేలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ తిరుపాజీ, స్టేషన్ సిబ్బంది దేవయ్య, నర్సన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

జనసంద్రం ..తిరుమలయ్యగుట్ట

● భక్తుల నామస్మరణతో మారుమ్రోగిన గుట్ట ప్రాంతం

● తిరుమలేషున్ని దర్శించుకున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల

● వేలాదిగా తరలివచ్చిన భక్తులు



తిరుమలయ్యగుట్ట



తిరుమలయ్య స్వామి

వనపర్తి వ్యవసాయం: శ్రావణమాసం చివరి శనివారం మండలంలోని తిరుమలయ్య భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ప్రతి ఏటా ఈ మాసంలో తిరుమలేషున్ని దర్శించుకోవడం ఆనవాయితీ అని భక్తులు తెలిపారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖరరెడ్డి గుట్టపైకి వెళ్లి తిరుమలేషునికి పూజలు నిర్వహించారు.



తిరుమలయ్యగుట్టపైకి వెళ్తున్న రావుల



గుట్టపై భక్తుల సందడి

ఆయన వెంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, జడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య యాదవ్, కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, నాయకులు గిరి, రమేష్ లు ఉన్నారు. గుట్టపై భక్తుల కోసం తినుబండరాల, గాజుల, ఆటవస్తువులు గుడారాలు వెలసడంతో జాతరను తలపించింది.



మరుగుదొడ్ల నిర్మాణంపై తప్పుడు నివేదికలిస్తే చర్యలు

● కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి కలెక్టరేట్: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా జిల్లాలో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేసినా తప్పుడు నివేదికలు ఇచ్చినా చర్యలు తప్పవని కలెక్టర్ శ్వేతామహంతి హెచ్చరించారు. శనివారం ఆమె ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో కొత్తకోట, పెద్దమందడి, గోపాల్‌పేట, ఖిల్లాఘనపురం మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లతో స్వచ్ఛభారత్ మిషన్‌పై సమీక్ష నిర్వహించారు. కొత్తకోట ఫీల్డ్ అసిస్టెంట్లు సమర్పించిన నివేదికకు, ఆన్‌లైన్ నివేదికకు తేడా ఉందని మండిపడ్డారు. మరుగు దొడ్ల నిర్మాణాల్లో పూర్తిగా వెనుకబడినందున కొత్తకోట మండలానికి చెందిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేశారు. పెద్దమందడికి చెందిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా సస్పెండు చేశారు. వారంరోజుల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో పురోగతి తీసుకరాకపోతే విధుల నుంచి తప్పిస్తానని గోపాల్‌పేట, కొత్తకోటలకు చెందిన టెక్నికల్ అసిస్టెంట్లను కలెక్టర్ హెచ్చరించారు. అన్ని గ్రామాలను బహిరంగ మల, మూత్రవిసర్జన రహిత గ్రామాలుగా మార్చాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో గణేష్, డీపీవో వీరబుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కష్టంగా కాదు..ఇష్టంతో చదవాలి



డీఐఈవోను సన్మానించిన కళాశాల యాజమాన్యం

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని డీఐఈవో సింహ్మాయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ఎంబీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన స్కాలర్స్ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలన్నారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా చదివి జీవితంలో స్థిరపడాలని కోరారు. వ్యక్తి నిర్మాణంతోనే సమాజం నిర్మాణం జరుగుతుందని చిన్నప్పటి నుంచి మంచి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు శాస్త్రీయ నృత్యం, క్యాట్‌వాక్, హాస్యనాటకాలు చేసి అలరించారు. చివరిగా డీఐఈవోను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం జగదీశ్వర్, వరప్రసాద్‌రావు, నాగేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.